విశాలాంధ్ర అనంతపురం

www.visalaandhra.com

కర్నూలు, ఆదివారం 19, నవంబర్ 2023

వలసలను నివారించి ఉపాధి పనులు కల్పించండి

- రోజు కూలి రూ.600లు ఇవ్వాలి...
- సీపీఐ జిల్లా కార్యదర్శి జాఫర్

విశాలాంధ్ర-శింగనమల: ఆంధ్రప్రదేశ్ వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ఆఫీస్ బ్యారర్స్ సమావేశం అనంతపురం నగరంలోని సిపిఐ జిల్లా కార్యాలయం లో శనివారం ఏపీ వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా అధ్యక్షులు టి, రంగయ్య అధ్యక్షతన జరిగినది, ఈ సమావేశానికి ముఖ్య అతిథులుగా జిల్లా సిపిఐ కార్యదర్శి సి, జాఫర్ ఏపీ వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ప్రధానకార్యదర్శి కేశవరెడ్డి హాజరైనారు అనంతరం వారు మాట్లాడుతూ! అనంతపురం జిల్లా లోని గ్రామీణ ప్రాంతాల్లో వ్యవసాయ పనులు మరియు ఇతరపనులు లేక ప్రజలు ఇతర రాష్ట్రాలకు వలస పోయే ప్రయత్నంలో భాగంగా మార్గమధ్యలో రోడ్డు ప్రమాదం రూపంలో అనేకమంది మరణించడం జరుగుతున్నది, ప్రభుత్వం దీన్ని దృష్టిలో పెట్టుకొని ఇప్పటికైనా ఉపాధి పనులను గుర్తించి వలసలను ఆపి ఉపాధి హామీ పనులుగ్రామాలలో కల్పించాలని డిమాండ్ చేశారు, రోజు కూలి వేతనం 600 రూపాయలు పడే విధంగా చూడాలని, జాబ్ కార్డుతో నిమిత్తం లేకుండా ప్రతి ఒక్కరికి రెండు వందల రోజులు పని దినాలు కల్పించాలన్నారు, అదేవిధంగా రాష్ట్ర ముఖ్యమంత్రి జగన్ మోహన్ రెడ్డి నవరత్నాలలో భాగంగా గ్రామీణ ప్రాంతాల్లో ఉన్న ఇల్లు లేని నిరుపేదలకు ఇంటి స్థలం కేటాయించి కొన్ని ప్రాంతాలలో పట్టాలు కూడా ఇచ్చారు, కానీ పక్కా గృహాలు నిర్మించడంలో రాష్ట్ర ప్రభుత్వం కాలయాపన చేస్తున్నదని, ప్రభుత్వం వెంటనే పక్కా గృహాలు నిర్మించే విధంగా చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు, ఆంధ్రప్రదేశ్ వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా మొట్టమొదటిసారిగా జిల్లా ప్రధాన కార్యదర్శిగా పనిచేసిన కామ్రేడ్ పూలకుంట సంజీవులు వర్ధంతి డిసెంబర్ 7న ఆంధ్రప్రదేశ్ వ్యవసాయ కార్మిక సంఘం ఆధ్వర్యంలో జరుగుతున్నది. కావున గ్రామీణ ప్రజలు వర్ధంతిలో పాల్గొని విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. ఈ సమావేశంలో జిల్లా డిప్యూటీ జనరల్ సెక్రెటరీ డి.పెద్దయ్య, జిల్లా సహాయ కార్యదర్శులు, దేవేంద్ర ,శ్రీనివాసులు, శివ, తదితరులు పాల్గొన్నారు.

దిశాచట్టం పై ఉపన్యాస పోటీలు

విశాలాంధ్ర-యాడికి : మండల కేంద్రంలోని స్టార్ ప్యారడైజ్ హైస్కూల్లో గ్రంథాలయ వారోత్సవాలలో భాగంగా శనివారం దిశా సిచట్టంపై విద్యార్థులకు ఉపన్యాస పోటీ నిర్వ హించినట్లు హైస్కూల్ ప్రధాన ఉపాధ్యాయుడు సంజీవ నాయుడు తెలిపారు. పోటీల్లో మొదటి బహుమతిని మానస,రెండవ బహుమ తిని సుబియా సుల్తానా,మూడవ బహుమతి సిద్దార్థ రెడ్డి గెలుపొందిన విద్యర్థులకు గ్రంథా లయ అధికారి మధుసూదన్ బహుమతులు అంద జేశారు. కార్యక్రమంలో సచివాలయం మహిళా పోలీసులు జ్యోతిర్మయి,కృష్ణాంజలి, సుకన్య, స్టార్ ప్యారడైజ్ హైస్కూల్ పాఠశాల ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

గ్రామాల్లో మౌలిక సౌకర్యాల కల్పనకు పెద్దపీట..

- ఎమ్మెల్యే తోపుదుర్తి ప్రకాష్

విశాలాంధ్ర-రాప్తాడు: గ్రామాల్లో మౌలిక సదుపాయాల కల్పనకు పెద్దపీట వేస్తూ అభివృద్ధి వైపు అడుగులు వేస్తున్నామని ఎమ్మెల్యే తోపుదుర్తి ప్రకాష్ రెడ్డి అన్నారు. శనివారం జెడ్పీటీసీ పసుపుల హేమావతి, ఎంపీపీ చిట్రెడ్డి జయలక్ష్మితో కలిసి రాప్తాడు మండలం ఎం.బండమీదపల్లి గ్రామంలో రైతు భరోసా కేంద్రం, హెల్త్ వెల్ నెస్ భవనాలను ప్రారంభించారు. అనంతరం రెడ్డి కమ్యూనిటీ హాలు నిర్మాణానికి భూమిపూజ చేసిన తర్వాత ఎమ్మెల్యే సొంత నిధులు రూ.40 లక్షలతో గ్రామంలో నిర్మించనున్న రోడ్డు పనులకు కూడా భూమిపూజ చేశారు. అదేవిధంగా గ్రామంలోని గంగమ్మ ఆలయ అభివృద్ధికి రూ.50 వేలు విరాళంగా అందజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే తోపుదుర్తి ప్రకాష్‌రెడ్డి మాట్లాడుతూ దీర్ఘకాలికంగా పెండింగ్‌లో ఉన్న సమస్యలను పరిష్కరిస్తూ వస్తున్నానన్నారు. బండమీదపల్లి ప్రధాన రహదారిని 40 ఏళ్లుగా పాలకులు పట్టించుకోలేదని, పరిటాల సునీత మంత్రిగా, ఎమ్మెల్యేగా ఉండికూడా విస్మరించిందన్నారు. ఇప్పుడు ఈ రోడ్డును నిర్మించడానికి శ్రీకారం చుట్టానని పది రోజుల్లో పూర్తవుతుందన్నారు. దీంతోపాటు రూ.12 లక్షల నిధులతో డ్రైయినేజి నిర్మాణం కూడా చేస్తామన్నారు. జగనన్న సంక్షేమం మళ్లీ రావాలని, తోపుదుర్తి ప్రకాష్‌రెడ్డిని 30 వేల మెజార్టీతో గెలిపించాలని ప్రజలు కోరుకుంటున్నారన్నారు. కార్యక్రమంలో ఎంపీడీఓ సాల్మన్, తహశీల్దార్ సి.మునివేలు, వైసీపీ కన్వీనర్ జూటూరు శేఖర్, యూత్ కన్వీనర్ చిట్రెడ్డి సత్తిరెడ్డి, సర్పంచ్ ఆర్. ఉమాపక్కీరప్ప, ఎంపీటీసీ రుక్మిణీ, బీసీ సెల్ మండల కన్వీనర్ మరూరు ఆది, సూర్యనారాయణ, సుబ్బారెడ్డి, సోమశేఖర్ రెడ్డి, డీలర్ నాగరాజు, కిష్టప్ప, పెద్ద సుబ్బారాయుడు, నరసింహారెడ్డి, గుజ్జల సూరీ పాల్గొన్నారు.

రిజెక్ట్ అయిన బ్యాలెట్, కంట్రోల్ యూనిట్స్, వివి ప్యాట్స్‌లను బెల్ కంపెనీకి పంపిస్తాం

- కలెక్టర్ ఎం.గౌతమి

విశాలాంధ్ర-అనంతపురం వైద్యం: ఫస్ట్ లెవెల్ చెకింగ్ కార్యక్రమంలో రిజెక్ట్ అయిన బ్యాలెట్, కంట్రోల్ యూనిట్స్, వివి ప్యాట్స్‌లను బెల్ కంపెనీకి త్వరలో తిరిగి పంపిస్తామని కలెక్టర్ ఎం.గౌతమి పేర్కొన్నారు. శనివారం అనంతపురం నగరంలోని పాత ఆర్డీఓ కార్యాలయం కాంపౌండ్‌లో ఉన్న ఈవీఎం గోడౌన్లను తనిఖీ చేశారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ అక్టోబర్ 16వ తేదీ నుంచి ఈనెల 9వతేదీ వరకు ఈవీఎంలు, వివి ప్యాట్స్‌ల ఫస్ట్ లెవెల్ చెకింగ్ కార్యక్రమం నిర్వహించామని, ఇందులో 89 బ్యాలెట్ యూనిట్స్, 82 కంట్రోల్ యూనిట్స్, 218 వివి ప్యాట్స్ లు ఫస్ట్ లెవెల్ చెకింగ్ కార్యక్రమంలో రిజెక్ట్ యూనిట్స్ ఉన్నాయన్నారు. రిజెక్ట్ అయిన బ్యాలెట్, కంట్రోల్ యూనిట్స్, వివి ప్యాట్స్ లను స్కాన్ చేసి బెల్ కంపెనీకి పోలీస్ బందోబస్తుతో తిరిగి పంపించడం జరుగుతుందన్నారు. గోడౌన్‌లో పటిష్ట బందోబస్తుతో ఈవీఎంలను భద్రపరచాలని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో ఆర్డీఓ గ్రంధి వెంకటేష్, తహసీల్దార్ బాలకిషన్, ఎన్నికల విభాగం డిప్యూటీ తహసిల్దార్ కనకరాజు, ఆమ్ ఆద్మీ పార్టీ ప్రతినిధి మసూద్ వలి, కాంగ్రెస్ ప్రతినిధి ఎంఎండి.ఇమాం వలి, శర్మాస్, వైఎస్సార్ సిపి ప్రతినిధి శ్రీనివాసులు పాల్గొన్నారు.

అధికారులకు సలహాలు ఇస్తున్న కలెక్టర్ గౌతమి

అధికారులు అందుబాటులో ఉండాలి..

సమస్యల పరిష్కారానికి కృషి చేయాలి.. మండల సమావేశంలో ఎంపీపీ నరసింహులు

సమావేశంలో మాట్లాడుతున్న ఎంపీపీ నరసింహులు

విశాలాంధ్ర-ఉరవకొండ: మండల స్థాయి అధికారులు అందరూ కూడా ప్రజలకి అందుబాటులో ఉండి సమస్యల పరిష్కారానికి కృషి చేయాలని ఉరవకొండ ఎంపీపీ వెలిగొండ నరసింహులు అన్నారు. శనివారం స్థానిక మండల ప్రజా పరిషత్ సమావేశం భవనంలో మండల సర్వసభ్య సమావేశాన్ని నిర్వహించారు. ఈ సమావేశానికి అధ్యక్షత వహించిన ఎంపీపీ నరసింహులు మాట్లాడుతూ మండల సమావేశానికి అన్ని శాఖ అధికారులు కూడా తప్పనిసరిగా రావాలని సభ్యులు అడిగే సమస్యలను పరిష్కరించాలని కోరారు. సమావేశానికి అధికారులు ఎవరైనా గైరా హాజరైతే అలాంటి వారిపై శాఖపరమైన చర్యలు తీసుకునేందుకు ఆ శాఖ ఉన్నత స్థాయి అధికారులకు ఫిర్యాదు చేస్తామన్నారు. ఎంపీటీసీ సభ్యులు ప్రసాద్, రేణమకలపల్లి సర్పంచ్ రామాంజనేయులు మాట్లాడుతూ ఉరవకొండతో పాటు వివిధ గ్రామాల్లో ప్రభుత్వం అందిస్తున్న సబ్సిడీ బియ్యం సక్రమంగా పంపిణీ కావడం లేదని, బియ్యం స్టాక్ పాయింట్లలో తూకాలు తక్కువగా ఇస్తున్నారని డీలర్లు ఆరోపణలు చేస్తున్నారని దీనిపై కూడా చర్యలు తీసుకోవాలన్నారు ఉరవకొండలో తాగునీటి సమస్య తీవ్రంగా ఉందని సభ్యులు సమావేశం దృష్టికి తీసుకువచ్చారు. దీనిపై ఆర్డబ్ల్యూఎస్ అధికారులు మాట్లాడుతూ పైప్ లైన్ లు నిర్మాణం పనులు జరుగుతున్నాయని తాగునీటి సమస్య త్వరలోనే పరిష్కరిస్తామన్నారు రైతులకు 9 గంటల విద్యుత్ ఇవ్వడం లేదని నేరమెట్ల సర్పంచ్ యోగేందర్ రెడ్డి తెలపగా ప్రస్తుతం 7 గంటలు ఇస్తున్నామని 9 గంటలు ఇవ్వడానికి కృషి చేస్తామని అధికారులు తెలిపారు. ఉరవకొండ ప్రభుత్వ ఆసుపత్రి తో పాటు వివిధ పీహెచ్‌సీలలో వైద్య సిబ్బంది నిర్లక్ష్యం వల్ల రోగులు ఇబ్బందులకు గురవుతున్నారని దీనిపై కూడా ఉన్నత స్థాయి అధికారులు స్పందించాలన్నారు. ఇసుక కొరత వల్ల జగనన్న గృహ నిర్మాణం పనుల్లో జాప్యం జరుగుతుందని ఇసుక సరఫరా వేగవంతం చేయాలని ఎంపీటీసీ సభ్యులు వన్నూరు సాహెబ్ కోరారు. ఉరవకొండ పట్టణంలో ఫర్టిలైజర్ షాప్ నిర్వాహకులు నకిలీ మందులు రైతులకు అంటగడుతున్నారని అలాంటి వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని ఎంపీటీసీలు సర్పంచులు విజ్ఞప్తి చేశారు. నకిలీ మందులు విక్రయించే వారిపై కఠిన చర్యలు తీసుకుంటున్నామని వ్యవసాయ అధికారి శుభకర సమాధానం ఇచ్చారు. సమావేశంలో వివిధ ప్రభుత్వ శాఖ అధికారులు ఆ శాఖ ప్రగతి నివేదికను చదివి వినిపించారు. కార్యక్రమంలో జడ్పిటిసి సభ్యులు పార్వతమ్మ, వైస్ ఎంపీపీ శ్రీనాథ్ రెడ్డి, ఎంపీడీవో అమృత రాజు, డిప్యూటీ తాసిల్దార్ హరిప్రసాద్ అన్ని ప్రభుత్వ శాఖ అధికారులు, ఎంపీటీసీలు, సర్పంచులు పాల్గొన్నారు.

రోడ్డు ప్రమాదంలో ఒకరి మృతి

ఇద్దరికి తీవ్ర గాయాలు

విశాలాంధ్ర-కూడేరు: మండల పరిధిలోని జల్లి పల్లె టోల్గేట్ వద్ద శుక్రవారం అర్ధరాత్రి జరిగిన రోడ్డు ప్రమాదంలో మోటార్ సైకిల్ ఐచర్ వాహనం ఢీకొనడంతో మోటార్ సైకిల్ పై వెళ్తున్న నవీన్ కుమార్ అనే వ్యక్తి మృతి చెందగా అతని భార్య నాగమ్మ కుమారుడు మణికంఠులకు తీవ్ర గాయాలయ్యాయి. ఇందులో సంబంధించి పోలీసులు తెలిపిన వివరాల మేరకు ఉరవకొండ నుంచి అనంతపురం బయలుదేరిన నవీన్ కుమార్ మోటార్ సైకిల్‌పై కుటుంబ సభ్యులతో బయలుదేరారు. అనంతపురం నుంచి బళ్లారి వైపు ఐచర్ వాహనం కరివేపాకు లోడుతో వెళుతుండగా జల్లిపల్లి టోల్గేట్ వద్ద మోటార్ సైకిల్‌ను ఐచర్ వాహనం ఢీకొనడంతో మోటార్ సైకిల్ ఇస్తా నవీన్ కుమార్ అక్కడెక్కడే మృతిచెందగా భార్యాబిడ్డలకు తీవ్రగాయాలు అయ్యాయని తెలిపారు. నవీన్‌కుమార్ మృతదేశాన్ని అనంతరం ప్రభుత్వ ఆసుపత్రికి పోస్టుమార్టం నిమిత్తం తరలించగా భార్య బిడ్డలను. వైద్య చికిత్సల నిమిత్తం అనంతపురం ప్రభుత్వాస్పత్రికి తరలించి కేసు దర్యాప్తు చేపట్టినట్లు ఎస్ఐ సత్యనారాయణ తెలిపారు.

నకిలీ పురుగుమందులు అమ్మితే ఊరుకోం

వ్యవసాయ శాఖ ఏడిఏ పద్మజ

విశాలాంధ్ర-ఉరవకొండ: నకిలీ పురుగు మందులను రైతులకు ఎవరైనా అమ్మితే అలాంటి వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని ఉరవకొండ డివిజన్ వ్యవసాయ శాఖ సహాయ సంచాలకులు శ్రీమతి పద్మజ హెచ్చరించారు. శనివారం స్థానిక ఏడీఏ కార్యాలయంలో మండలంలోని వివిధ ఫర్టిలైజర్ షాపుల యజమా నులతో శుభకర సమావేశాన్ని నిర్వహించారు. ఏడిఏ మాట్లాడుతూ షాపు నిర్వాహకులు పూర్తిస్థాయి అనుమతులు పత్రాలు కలిగి ఉంటేనే పురుగుమందులను అమ్మాలని, ప్రతి వస్తువుకు రైతులకు రసీదులను ఇవ్వాలని లేకుంటే కఠిన చర్యలకు వెనకాడమని హెచ్చరించారు. అదేవిధంగా శ్రీ వెంకటేశ్వర ఫర్టిలైజర్‌లో పట్టుబడిన నకిలీ మందులను చర్యల నిమిత్తం కోర్టుకు సబ్మిట్ చేశామని తెలిపారు. ఇటీవల మండల వ్యవసాయ అధికారి ఆధ్వర్యంలో జరిగిన విస్తృత స్థాయి తనిఖీలో అనుమతులు పత్రాలు లేని కారణంగా పురుగుమందులను అమ్మకుండా నిలుపుదల చేయించామని తెలిపారు

ఈనెల 18 నుంచి పంట నష్టం అంచనా

విశాలాంధ్ర-యాడికి: మండలం కరువు మండలంగా ప్రకటిచినందున ఈనెల 18 నుండీ పంట నష్టం అంచనా వెయ్యటం జరుగుతుందని మండల వ్యవసాయ అధికారి మహబూబ్ బాషా శనివారం తెలిపారు. శనివారం ఆయన మాట్లాడుతూ కలెక్టర్ ఆదేశానుసారం ఈ నెల 18 నుండి 20 వ తేదీ వరకు పంట నష్టం అంచనా వేస్తామన్నారు. అదేవిదంగా ఈ నెల 21 నుండి 25 వరకు పంట నష్టం జరిగిన రైతుల వివరాలు అన్ని రైతు భరోసా కేంద్రాలలో సామాజిక తనిఖీ కోసం ఉంచుతామని, రైతులు ఏదైనా అభ్యంతరాలు ఉంటే తెలుపవచ్చన్నారు. ఈ నెల 27వ తేదీ తుది జాబితాను జిల్లా కార్యాలయానికి పంపడం జరుగుతుందన్నారు.

వైభవంగా శ్రీవారి పల్లకి ఉత్సవం

విశాలాంధ్ర-ఉరవకొండ: పెన్నాహెూబిలం లక్ష్మీనరసింహస్వామి ఆలయంలో శ్రీవారి పల్లకి ఉత్సవం కార్యక్రమం శనివారం సాయంత్రం వైభవంగా జరిగింది. శ్రీదేవి, భూదేవి సమేత నరసింహస్వామి ఉత్సవమూర్తులను ప్రత్యేకంగా అలంకరించి పల్లకిలో కొలవ దీర్చి ఆలయం చుట్టూ ప్రదక్షిణ నిర్వహించారు. కార్యక్రమంలో ఉరవకొండ ఎంపీపీ నరసింహులు, ఆలయ మాజీ చైర్మన్ అశోక్ కుమార్ వీరితో పాటు పెద్ద సంఖ్యలో భక్తులు హాజరై స్వామివారిని దర్శించుకున్నారు.

మూడేళ్లు దాటుతున్నా రోడ్డు పనులు పూర్తి చేయలేరా..?

- కాంట్రాక్టుల మీద ఉన్న శ్రద్ధ పనుల మీద లేదు .. మాజీ మంత్రి పరిటాల సునీత ధ్వజం

విశాలాంధ్ర-రాప్తాడు: మూడేళ్లు దాటుతున్నా మీ గ్రామం మీదుగా వెళ్లే 30 కిలోమీటర్ల రహదారిని కూడా పూర్తి చేసుకోలేని ఎమ్మెల్యే మనకు ఉన్నాడని... మాజీ మంత్రి పరిటాల సునీత ఎమ్మెల్యే తోపుదుర్తి ప్రకాష్ రెడ్డి పై ధ్వజమెత్తారు. శనివారం టిడిపి, జనసేన సంయుక్త ఆధ్వర్యంలో నియోజకవర్గంలోని రోడ్ల దుస్థితిపై అనంతపురం నుంచి తగరకుంట గ్రామానికి వెళ్లే రోడ్డును మాజీ మంత్రితోపాటు జనసేన ఇంచార్జి సాకే పవన్ కుమార్ తో కలిసి ఇరుపార్టీల నాయకులు పరిశీలించారు. అనంతరం భోగినేపల్లి పాలచెర్ల, తగరకుంట గ్రామాల మధ్య గుంతలు పడిన రోడ్లపై వై ఏపీ హేట్స్ జగన్ అనే బోర్డు పెట్టి ఆందోళన చేశారు. ఈ మార్గంలో వెళ్తున్న వాహనదారులు, గ్రామస్తులతోపాటు ప్రతి ఒక్కరూ తీవ్ర ఇబ్బందులు పడుతున్నారన్నారు. వైసీపీ వచ్చాక ఎక్కడైనా ఒక్క కొత్త రోడ్డు వేశారా అని నిలదీశారు. గతంలో తాము ఎక్కడ పనులు వదిలేశామో.. నేటికీ అదే పరిస్థితి ఉందని విమర్శించారు. ఈ రోడ్డు మార్గంలో సుమారు రూ.60 కోట్లతో పనులు చేపట్టిన ప్రకాష్ రెడ్డి నేటికీ ఎందుకు పూర్తి చేయలేదన్నారు. ఇప్పటికే ముగ్గురు కాంట్రాక్టర్లు మారారని.. బిల్లులు చెల్లించకపోవడంతో ఎవరూ పనులు చేయడం లేదని... ఎన్నికల వేళ అక్కడక్కడ పనులు చేస్తున్నారని అన్నారు. ఎమ్మెల్యే ప్రకాష్ రెడ్డికి డబ్బు మీద ఉన్న శ్రద్ధ పనులు చేయటం మీద లేదన్నారు. నీ సొంత గ్రామానికి వెళ్లే దారి విషయంలోనే ఇంత నిర్లక్ష్యంగా ఉన్నావంటే ఇక నియోజకవర్గంలో పరిస్థితి ఎలా ఉంటుందో అర్థం చేసుకోవచ్చన్నారు. ఈ రోడ్డు గురించి సీఎం జగన్ ను నిధులు ఎందుకు అడగడం లేదన్నారు. పరిటాల కుటుంబాన్ని విమర్శించే బదులు రోడ్డుపై దృష్టి పెట్టి ఉంటే ఇప్పటికే పూర్తయ్యేదన్నారు. కార్యక్రమంలో మండల కన్వీనర్ పంపు కొండప్ప, ప్రధాన కార్యదర్శి దగ్గుబాటి శీన, మాజీ జెడ్పిటిసి రామ్మూర్తి నాయుడు, బీసీ సెల్ అధ్యక్షుడు కుంటిమద్ది రంగయ్య, రాష్ట్ర కార్యదర్శి నారాయణస్వామి, గంగలకుంట రమణ, క్రిష్ట, మరూరు గోపాల్, సర్పంచులు ఉజ్జినప్ప, మిడతల శీనయ్య, నాయకులు భోగినేపల్లి రమేష్, నారాయణ, ముత్యాలప్ప, వెంకటేష్, నారాయణస్వామి, ప్రతాప్, పాలచెర్ల రాము, ముత్యాలు, పాముదాయి రఘు పాల్గొన్నారు.

గ్రంథాలయాలు విజ్ఞాన భాండాగారాలు

విశాలాంధ్ర-ఉరవకొండ: గ్రంథాలయాలు విజ్ఞాన భాండాగారాలని వీటిని విద్యార్థులు యువత పూర్తిస్థాయిలో సద్వి నియోగం చేసుకొని విజ్ఞానాన్ని పెంపొందించుకోవాలని ఉరవకొండ డిగ్రీ కాలేజ్ వైస్ ప్రిన్సిపాల్ అరుణ జ్యోతి తెలిపారు. గ్రంథాలయాల 56వ జాతీయ వారోత్సవాల సందర్భంగా శనివారం స్థానిక గ్రంథాలయంలో గవర్న మెంట్ డిగ్రీ కాలేజ్ విద్యార్థిని విద్యార్థులకు గ్రంథాలయాలు యొక్క ఆవశ్యకత గురించి నిర్వహించిన అవగాహన సదస్సులో అరుణ జ్యోతి పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆమె విద్యార్థులను ఉద్దేశించి మాట్లాడుతూ గ్రంథాలయాలు ఆధునిక ఇన్ఫర్మేషన్ సెంటర్స్ అని వాటిని వినియోగించుకొని విద్యార్థులు గ్రూప్ 2 ఐఏఎస్ ఐపీఎస్ మొదలగు కాంపిటేటివ్ ఎగ్జామ్స్‌కు హాజరవుటకు ఎంతో ఉపయోగపడతాయన్నారు. కార్యక్రమంలో గ్రంథాలయ అధికారి వై.ప్రతాపరెడ్డి, కామర్స్ లెక్చరర్ అల్తాఫ్, విద్యార్థిని విద్యార్థులు పాఠకులు పాల్గొన్నారు.

నిరంతరం జ్ఞాన సమపార్జన విద్యార్థికి గమ్య సాధన..

విశాలాంధ్ర- జెఎన్‌టియుఏ: నిరంతరం జ్ఞాన సమపార్జన విద్యార్థికి గమ్య సాధనగా ఉండాలని కేరళ మాజీ డీజీపీ శంకర్ రెడ్డి పేర్కొన్నారు.అనంతపురం, రుద్రంపేటలోని పీవీకేకే ఇంజినీరింగ్ కళాశాలయందు బీటెక్ రెండవ సంవత్సరం చదువుతున్న విద్యార్థులు, మొదటి సంవత్సరం విద్యార్థుల కోసం ఘనంగా స్వాగతోత్సవం కార్యక్రమాలు నిర్వహించారు. శంకర్‌రెడ్డి మాట్లాడుతూ ఇంటర్నెట్‌ను ఒక గొప్ప అవకాశంగా భావించి ఆన్‌లైన్‌లో తమ ప్రతిభాపాటవాలను ఎంతగానో మెరుగుపరుచుకోవచ్చని, నూతన సాంకేతికతను వినోదంతో పాటు తమలోని నైపుణ్యా లను అభివృద్ధి పరుచుకోవటానికీ వినియోగించుకోవాలని విద్యార్థులకు సూచించారు. విద్యార్థి దశలోనే చక్కని నడవడికలు నేర్చుకోవాలని, రోజూ వార్తా పత్రికలు చదవాలని తెలిపారు. కళాశాల చైర్మన్ డా.పల్లె కిషోర్ మాట్లాడుతూ 'ప్రతి విద్యార్థీఒక లక్ష్యంతో ఇంజినీరింగ్ విద్యను అభ్యసించాల న్నారు. ఫ్రెషర్స్ డేతో కళాశాలలో పండగ వాతావరణం నెలకొంది. కార్యక్రమంలో కళాశాల కోశాధికారి సింధుర, యాజమాన్య ప్రతినిధి శ్రీకాంత్ రెడ్డి, పీవీకెకె ఐటీ ప్రిన్సిపాల్ డా.బండి రమేష్ బాబు, వైస్ ప్రిన్సిపాల్ డా.రాఘవేంద్ర ప్రసాద్ , ఏ ఓ మనోహర్ రెడ్డి, డిప్లొమా ప్రిన్సిపాల్ డా.వైభవ్ పాల్గొన్నారు.

ధర్మప్రచార వారోత్సవాలకు ఆహ్వానం

విశాలాంధ్ర-ఉరవకొండ: ఈ నెల 19 తేదీ నుంచి 25 తేదీ వరకు పెన్నహెూబిలం శ్రీ లక్ష్మీ నరసింహస్వామి దేవస్థానంలో జరగనున్న ధర్మప్రచార వారోత్సవాలకు హాజరుకావాలని కోరుతూ శనివారం ఉరవకొండ మాజీ ఎమ్మెల్యే వై.విశ్వేశ్వరరెడ్డిని ఆయన నివాసంలో ఈఓ విజయ్ కుమార్, అర్చకులు ద్వారకనాథ్ స్వామి కలసి ఆహ్వానపత్రిక అందించారు. రాష్ట్ర ప్రజల సౌభాగ్యం కోసం హిందు సంస్కృతి, సాంప్రదాయాల వ్యాప్తి కోసం దేవాదాయ ధర్మాదాయ శాఖ ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న ధర్మప్రచార వారోత్సవాల్లో తప్పక పాల్గొనాలని కోరారు. నిర్వహణకు సంబంధించి విశ్వేశ్వరరెడ్డి కొన్ని సూచనలు చేశారు. అర్చకులు విశ్వేశ్వరరెడ్డిని సన్మానించారు.

సూపర్ సిక్స్ పథకాలను విస్తృతంగా తీసుకెళ్లాలి

మాజీ ఎమ్మెల్యే వైకుంఠం ప్రభాకర్ చౌదరి

విశాలాంధ్ర-అనంతపురం రూరల్: టీడీపీ ప్రకటించిన పథకా లను ప్రజల్లోకి విస్తృతంగా తీసుకెళ్లాలని అనంతపురం మాజీ ఎమ్మెల్యే వైకుంఠం ప్రభాకర్ చౌదరి సూచించారు. అర్బన్ పరిశీల కుడు రమణారెడ్డితో కలిసి శనివారం అర్బన్ టీడీపీ కార్యాల యంలో క్లస్టర్, యూనిట్, బూత్ ఇంచార్జిల సమావేశం నిర్వహిం చారు. ప్రభాకర్ చౌదరి మాట్లాడుతూ ఓటర్ వెరిఫికేషన్ కార్యక్రమం ఉధృతంగా చేపట్టాలన్నారు, నగరంలో అనేక ఓట్లను తొలగించారని వాటిని పరిశీలించి ఎప్పటికప్పుడు ఉన్నతాధికారుల దృష్టికి తీసుకెళ్లాలన్నారు. పార్టీ సూపర్ సిక్స్ పథకాల గురించి ఇంటింటా ప్రచారం చేసి, ప్రజలకు గ్యారెంటీ కార్డులు అందజేయాలన్నారు. అలాగే గత టీడీపీ హయాంలో టీడీపీ చేసిన అభివృద్ధి గురించి ప్రజలకు తెలపాలన్నారు. జనసేన నాయకులతో కలసి వెళ్లాలన్నారు. క్లస్టర్, యూనిట్, బూత్ ఇన్చార్జిలు సమన్వయంతో కలిసి పనిచేయాలని, ఏవైనా సమస్యలు ఉంటే తన దృష్టికి తీసుకురావాలన్నారు. కార్యక్రమంలో క్లస్టర్ ఇంచార్జులు తలారి ఆదినారాయణ, దేవళ్ల మురళి,మారుతి కుమార్ గౌడ్, డిష్ నాగరాజు, సరిపూటి రమణ, మార్కెట్ మహేష్, పరిమి రాజారావు, ముక్తియార్,గుర్రం నాగభూషణ, వన్నూర్, యూనిట్ ఇన్చార్జిలు, బూత్ ఇంచార్జిలు పాల్గొన్నారు.

గుర్తు తెలియని వాహనం ఢీకొని

మహిళ మృతి..

విశాలాంధ్ర-చిలమత్తూరు: మండల కేంద్రంలో తుమ్మలకుంట క్రాస్ సమీపాన ఓ మహిళను శనివారం తెల్లవారుజామున గుర్తుతెలియని వాహనం ఢీ కొట్టడంతో మృతి చెందినట్లు ఎస్సై గంగాధర్ తెలిపారు. పోలీసులు తెలిపిన వివరాల మేరకు తెల్లవారుజామున ఓ మహిళ(50) సంవత్సరాలు ఉంటుందన్నారు. రోడ్డు దాటుతుండగా గుర్తితలేని వాహనం ఢీకొట్టడంతో ఆమె అక్కడికక్కడే మృతి చెందినట్లు పోలీసులు వెల్లడించారు. అయితే ఆమెను తెలిసిన వాళ్ళు ఎవరైనా ఉంటే సమాచారం ఇవ్వాలని ఎస్సై కోరారు. కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్లుగా పోలీసులు వెల్లడించారు.

చిత్రలేఖనం, వ్యాసరూప పోటీలు..

విశాలాంధ్ర-యాడికి: యాడికి మండల కేంద్రంలోని గ్రంథాలయలో 56వ జాతీయ వారోత్సవాల సందర్భంగా శనివారం గ్రంథాలయ అధికారి మధుసూదన్ ఆధ్వర్యంలో నంబర్ 3 స్కూలు ,ప్యారడైజ్ స్కూల్ విద్యార్థినీ విద్యార్థులకు చిత్రలేఖనం,వ్యాస రూప పోటీలు నిర్వహించారు. ఈ పోటీల లో వంద మంది విద్యార్థుల దాకా పాల్గొన్నారని ఆయన తెలిపారు..ఈ కార్యక్రమంలో నంబర్ 3 స్కూల్ ప్రధాన ఉపాధ్యాయులు సుశీల బాయ్, ఉపాధ్యాయులు నబి రసూల్, జయరామ్ రెడ్డి, పారడైస్ స్కూల్ ప్రధానోపాధ్యాయులు సంజీవ నాయుడు, ఉపాధ్యాయులు సుందర్, కృష్ణ గ్రంథాలయ పాల్గొన్నారు.

సహకార సంఘాలతో ఉత్తమ సేవలు

విశాలాంధ్ర-బొమ్మనహాళ్: ప్రాథమిక సహకార పరపతి సంఘం ద్వారా రైతులకు ఉత్తమ సేవలు అందిస్తున్నామని సొసైటీ సీఈఓ నాగరాజు, హనుమంతు, సహకార సంఘ అధ్యక్షులు లింగారెడ్డి, ఈశ్వర్ రెడ్డి అన్నారు శుక్రవారం మండలంలోని శ్రీధరగట్ట, ఉద్దెహాళ్ గ్రామంలో ప్రాథమిక సహకార పరపతి సంఘం 70వ అఖిల భారత సహకార మహెూత్సవాలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రాథమిక సహకార పళపతి సంఘంలో రైతులకు అన్ని విధాల లోన్లు వ్యవసాయ రుణాలు అందిస్తూ అభివృద్ధి పథంలో నడుస్తుందన్నారు. ఉద్దేహాళ్, శ్రీధర గట్ట ప్రాథమిక సహకార పరపతి సంఘం కార్యాలయం వద్ద జెండాను ఎగరవేశారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ కోటిరెడ్డి, వన్నూరు స్వామి, ప్రకాష్ రెడ్డి, రైతులు సొసైటీ సిబ్బంది మరిస్వామి శివ స్వామి, కలందర్ భాష పాల్గొన్నారు.

విశాలాంధ్ర శ్రీ సత్యసాయి
www.visalaandhra.com
కర్నూలు, ఆదివారం 19, నవంబర్ 2023

రోడ్ల దుస్థితిపై టీడీపీ..జనసేన నిరసన

విశాలాంధ్ర–పెనుకొండ: రాష్ట్రంలో అధ్వానంగా ఉన్న రోడ్ల దుస్థితిపై టీడీపీ, జనసేన ఆధ్వర్యంలో శనివారం పెనుకొండ పట్టణం కోనాపురం పరిటాల శ్రీరాములు డిగ్రీ కళాశాల రోడ్డుపై టిడిపి జిల్లా అధ్యక్షులు, బి కే పార్థసారథి అధ్వర్యంలో నిరసన కార్యక్రమం నిర్వహించారు. ప్రభుత్వానికి వ్యతిరేకంగా నినాదాలు చేశారు. ఈ సందర్భంగా బికే పార్థసారథి మాట్లాడుతూ ఆంధ్రప్రదేశ్ లోని 175 నియోజకవర్గాలలో గుంతల రోడ్ల పైన తెలుగుదేశం, జనసేన పార్టీలు ప్రజా సంక్షేమం కోసం పాటుపడేవని గుర్తుంచుకోవాలన్నారు. పెనుకొండ పట్టణంలో ఎక్కడ లేనివిధ:గా ఈ కోనాపురం రోడ్డు చాలా అధ్వానంగా ఉందని, ఈ రోడ్డు గుండా కోనాపురం, కొండాపురం, మంగాపురం, ప్రభుత్వ డిగ్రీ కళాశాల, రైల్వే స్టేషన్లకు దారి అని తెలిపారు. స్థానిక శాసనసభ్యులు, మాజీ రోడ్లు, భవనాల శాఖా మంత్రి శంకరనారాయణ ఇంటికి సమీపంలో ఉన్నా దీన్ని పట్టించుకొన్న పాపాన పోలేదని విమర్శించారు. గత తెలుగుదేశం ప్రభుత్వం హయాంలో పెనుకొండ నియోజకవర్గంలో దాదాపు 500 కిలోమీటర్ల సిమెంట్ రోడ్డు వేశారని తెలిపారు. జగన్ ప్రభుత్వంలో నియోజకవర్గంలో రోడ్లు అధ్వానంగా తయారైందన్నారు. అభివృద్ధి కావాలంటే తెలుగుదేశం, జనసేన పార్టీలను వచ్చే ఎన్నికల్లో గెలిపించాలని కోరారు. నిరసన కార్యక్రమంలో జనసేన నియోజకవర్గ సమన్వయకర్త కుమార్, టిడిపి నాయకులు రొద్దం నరసింహులు, సిద్దయ్య సిద్ధి లింగప్పచిన్న వెంకటరాముడు, కేశవయ్య, హుజూర్, వార్డ్ కౌన్సిలర్లు గిరి, గీత హనుమంతు, తదితరులు పాల్గొన్నారు.

22న పుట్టపర్తికి రాష్ట్రపతి ముర్ము రాక

– ఏర్పాట్లపై సిఎస్ జవహర్ రెడ్డి సమీక్ష

విశాలాంధ్ర–పుట్టపర్తి: భారత రాష్ట్రపతి ద్రౌపది ముర్ము ఈనెల 22వ తేదీ సత్యసాయి జిల్లాలోని పుట్టపర్తిని సందర్శించనున్నారు. ఇందుకు సంబంధించిన ఏర్పాట్లను శనివారం విజయవాడ సిఎస్ క్యాంపు కార్యాలయం నుండి ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి డా.కెస్.జవహర్ వీడియో సమావేశం ద్వారా సంబంధిత శాఖల అధికారు లతో సమీక్షించారు. ఈ సందర్భంగా సిఎస్ మాట్లాడుతూ రాష్ట్రపతి ద్రౌపది ముర్ము ఈనెల 22న మధ్యాహ్నం 12.30 గం.లకు బెంగుళూరు నుండి భారత వాయుసేన విమానంలో పుట్టపర్తికి చేరుకుని అక్కడి నుండి ప్రశాంతి నిలయంలో జరిగే శ్రీ సత్యసాయి ఇనిస్టిట్యూట్ ఆఫ్ హైయర్ లెర్నింగ్ కేంద్రం 42వ స్నాతకోత్సవంలో పాల్గొంటారన్నారు. ఇందుకు రాష్ట్రపతి పర్యటనకు సంబంధించి విస్తృతమైన ఏర్పాట్లు చేయాలని సంబంధిత శాఖల అధికారులను సిఎస్ జవహర్‌రెడ్డి ఆదేశించారు. వీసీలో పాల్గొన్న కలెక్టర్ అరుణ్‌బాబు, ఎస్పీ మాధవరెడ్డిలతో సిఎస్ మాట్లాడుతూ రాష్ట్రపతి పర్యటనకు సంబంధించి ప్రోటోకాల్ నిబంధనల ప్రకారం తీసుకుంటున్న చర్యలను సమీ క్షించారు. అలాగే బందో బస్తు ఇతర ఏర్పాట్లపై వీడియో లింక్ ద్వారా పాల్గొన్న పోలీసు డైరెక్టర్ జనరల్ కెవి.రాజేం ద్రనాథ్ రెడ్డితో ఆయన సమీక్షించారు. రాష్ట్రపతి పర్యటన లో వైద్య ఆరోగ్యశాఖపరంగా చేపట్టాల్సిన ఏర్పాట్లపై సిఎస్ మాట్లా డుతూ డిఎంఇని స్వయంగా మంగళవారం పుట్టపర్తి వెళ్ళి కలెక్టర్, ఎస్పి తదితర అధికారుల సమన్వయంతో తగిన ఏర్పాట్లు చేయాలని ఆదేశించారు. అలాగే ప్రోటోకాల్ విభాగం ద్వారా రాష్ట్రపతి పర్యటనకు సంబంధించిన టూర్ ప్రోగ్రాం సహా ఆహ్వాన కార్డులు సక్రమంగా అందరికీ అందించాలని రాష్ట్ర ప్రోటోకాల్ డైరెక్టర్ యం.బాల సుబ్రహ్మణ్యంరెడ్డిని ఆదేశించారు. ఎలాంటి పొరపాట్లకు ఆస్కారం ఉండరాదని అధికారులకు సిఎస్ సూచించారు. కలెక్టరేట్లోని వీడియో కాన్ఫరెన్స్ కార్య క్రమానికి జిల్లా సంయుక్త కలెక్టర్ టీఎస్ చేతన్, పెను గొండ సబ్ కలెక్టర్ కార్తీక్, డిఆర్ఓ కొండయ్య పాల్గొ న్నారు. అనంతరం మధ్యాహ్నం సమయంలో రాష్ట్రపతి పర్యటించే ప్రదేశాలను కలెక్టర్, పి.అరుణ్‌బాబు, ఎస్పీ మాధవరెడ్డి, శ్రీ సత్యసాయి ట్రస్ట్ రత్నాకర్, జాయింట్ కలెక్టర్ టీఎస్ చేతన్, పెనుగొండ సబ్ కలెక్టర్ కార్తీక్‌తో కలిసి, పుట్టపర్తి విమానాశ్రయం, సాయి హీరా గ్లోబల్ కన్వెన్షన్ సెంటర్, సాయి శ్రీనివాస్ అతిథి గృహాన్ని పరిశీ లించి అధికారులకు కలెక్టర్ సూచనలు చేశారు.

ఘనంగా పుట్టపర్తి సత్యసాయి వ్రతం

విశాలాంధ్ర–ధర్మవరం: పట్టణంలోని పాండురంగ స్వామి దేవాలయంలో శ్రీ సత్యసాయి భజన మండలి నిర్వాహకులు సాంబ శివుడు, విద్యాసాగర్, శేషా ఆచారి, జనార్దన్ల ఆధ్వర్యంలో శనివారం ఈనెల 23వ తేదీ పుట్టపర్తి సత్యసాయి బాబా జన్మ దినోత్సవాన్ని పురస్కరించుకొని శనివారం శ్రీ సత్యసాయి వ్రతాన్ని 30 మంది చేత సామూహికంగా నిర్వహించారు. సత్యసాయి నామ సంకీర్తన లు మార్మోగాయి. సత్యసాయి బాబా ప్రపంచానికే ఆదర్శమైనరని, వారు దేశానికి దేశ ప్రజలకు జిల్లాకు చేసిన సేవలు అనన్యమైనవని తెలిపారు. నేడు సత్యసాయిబాబా మహిమలు ప్రపంచవ్యాప్తంగా ఎంతో కీర్తిగడించాయని, పేద విద్యార్థులను ఆదుకొనుటకు పాఠశా లలు, యూనివర్సిటీలు స్థాపించబడ్డాయని తెలిపారు. నేడు జిల్లాలో తాగునీటి సమస్య పరిష్కరించుటలో బాబా చేసిన కృషి మరువలేనిదని తెలిపారు.

పిడిఎస్‌యూ రాష్ట్ర మహాసభను జయప్రదం చేయండి

విశాలాంధ్ర–ధర్మవరం: రాష్ట్ర వ్యాప్తంగా వున్న విద్యారంగా సమస్యల పరిష్కారం కోసం ఉద్యమ ప్రణాళిక రూపొంది, పరిష్కార కోసం నెల్లూరు నగరంలో పిడిఎస్‌యు ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర రెండవ మహాసభలు నిర్వహిస్తున్నట్లు ప్రోగ్రెస్సివ్ డెంట్స్ యూనియన్ జిల్లా కార్యదర్శి మంజుల నరేంద్ర తెలిపారు. శనివారం ధర్మవరం పట్టణంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాలలో పిడిస్ యు మహాసభల కరపత్రం విడుదల చేశారు. అనంతరం వారు మీడియతో మాట్లాడుతూ రాష్ట్రంలో కార్పొరేట్ విద్యాసంస్థల దోపిడీ రోజురోజుకు పెరిగిపోతోందని, తనిఖీ చేయాల్సిన అధికారులు నిమ్మకు నీరెత్తినట్లు వ్యవహరిస్తున్నారని మండిపడ్డారు. కార్పొరేట్ విద్యాసంస్థల యాజ మాన్యం కుమ్మక్కై ప్రభుత్వ విద్యా వ్యవస్థను నీరుగారుస్తున్నా రని, కార్పొరేట్, రెసిడెన్సియల్ స్కూల్స్ పేరుతో అనుమతి లేకున్నా 8వ తరగతి నుంచి పదో తరగతి వరకు విద్యార్థుల నుంచి లక్ష పదివేల రూపాయలు వసులు చేస్తున్నరని మండిపడ్డారు. అధికారులు కూడా చూసి చూడనట్లు వ్యవహరించడం దారుణమని అన్నారు. హాస్టల్స్ విద్యార్థులకు గత ఐదు నెలలుగా హాస్టల్ వార్డెన్లు నాణ్యతకు తిలోద కాలిచ్చి, నాసిరకమైన ఆహార పదార్థాలతో విద్యార్థుల జీవితాలతో చెలగాటమాడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు.. వార్డెన్ల సమస్యలు దృష్టిలో ఉంచుకొని, వెంటనే మెస్ చార్జీలు విడుదల చేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. అలాగే రాష్ట్రంలో ఎంబీఏ, ఎంసీఏ, ఎల్.ఎల్.బి లాంటి తదితర వృత్తి విద్యకు సంబంధించిన కౌన్సిలింగ్ నిర్వహించాలని తెలిపారు. జగనన్న విద్యాదేవన, వసతి దీవెన, తల్లి దండ్రులతో విద్యార్థికి జాయింట్ అకౌంట్ ఉండాలనే నిబంధనలు పెట్టడం విద్యార్థులను స్కాలర్‌షిప్లకు దూరం చేయడమేనని తెలిపారు. భవిష్యత్‌లో విద్యార్థి ఉద్యమాలు ఉధృతం చేస్తామని చెప్పారు. ఈ సమావేశంలో పిడిఎస్‌యు నాయకులు నందు, దేవనాథ్, కిషోర్, వంశి, భార్గవ్ పాల్గొన్నారు.

రాజీ మార్గమే రాజమార్గం..

మండల న్యాయ సేవ అధికార సంస్థ చైర్మన్ ఏ.గీతావాణి

విశాలాంధ్ర–ధర్మవరం: రాజీమార్గమే రాజ మార్గం అని సీనియర్ సివిల్‌జడ్జి, మండల న్యాయ సేవాధికార సంస్థ చైర్మన్ ఏ. గీతావాణి పేర్కొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ డిసెంబర్ 9వ తేదీ శనివారం ధర్మ వరం కోర్టు ఆవరణలో జాతీయ మెగాలోక్ అదాలత్ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఈ జాతీయ మెగా లోక్ అదాలత్ ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్ర న్యాయ సేవ అధికార సంస్థ–అమరావతి ఆదేశాల మేరకు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. రాజి కాపాదు సివిల్, క్రిమినల్ కేసులు పరిష్కరించుకునే అవకాశం ఉందన్నారు. కుటుంబ వివా దాలు, సివిల్, క్రిమినల్ కేసులు, ఎక్సైజ్ కేసులు, ప్రీ లిటిగేషన్ కేసులు పరిష్కరించుకోవచ్చన్నారు. వివిధ బ్యాంకుల్లో పెండింగులో ఉన్న కేసులను కూడా పరిష్కరింకోవచ్చని, జాతీయ మెగాలోక్ అదాలత్‌ను అందరూ సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

నగర సంకీర్తన దైవ సంకీర్తనతో సమానం

టీటీడీ ధర్మాచార్యులు- నక్కల వెంకటేష్, వెంకటరమణ

విశాలాంధ్ర–ధర్మవరం: నగర సంకీర్తన అనునది దైవ సంకీర్తనతో సమానమని టీటీడీ ధర్మాచార్యులు వెంకటేశులు వెంకటరమణ పేర్కొ న్నారు. శనివారం ఆయన మాట్లా డుతూ భగవంతుని ప్రార్థనతో ప్రతి వ్యక్తికి మనశ్శాంతి లభిస్తుందని, పట్టణంలో ప్రతిరోజు హరి నామ సంకీర్తన కార్యక్రమం ఎల్సీకేపురంలో తెల్లవారుజామున 5 గంటల నుండి 6 గంటల వరకు నిరంతరం కొనసాగుతుం దన్నారు. కార్తీక మాసంలో అయ్యప్ప మాల దీక్ష, శివమాల, గోవింద మాల, హనుమాన్ దీక్షాపరులు పాల్గొని నగర సంకీర్తన కార్యక్ర మాన్ని మరింతగా కొనసాగించాలని విన్నవించారు. భక్తి భావంతో మనశ్శాంతి లభిస్తుందని తెలిపారు.

సేవా తత్పరత అలవర్చుకోవాలి

విశాలాంధ్ర– ధర్మవరం: సేవా కార్యక్రమాలను ప్రతి ఒక్కరూ అలవర్చుకోవాలని ధర్మవరం ప్రభుత్వ ఆసుపత్రి-సివిల్ సర్జన్. డాక్టర్. ఎం.పద్మలత తెలిపారు. గోట్లురు అనాథాశ్రమంలో శని వారం డాక్టర్. పద్మలత మామ కుందు వసంతులు జ్ఞాపకార్థం వృద్ధు లకు అన్నదానం చేశారు. అనంతరం పద్మలత మాట్లాడుతూ అనాథా శ్రమంలోని వృద్ధులు దైవ స్వరూపులని, తల్లిదండ్రులతో సమానులు అవుతారని, అటువంటి వారికి అన్నదాన కార్యక్రమం నిర్వహించడం మాకెంతో సంతోషాన్ని ఇచ్చిందని తెలిపారు. అనంతరం ఆశ్రమ నిర్వాహకులు ప్రఫుల్ల చంద్ర డాక్టర్ పద్మలత దంపతులకు కృతజ్ఞ తలు తెలిపారు. కార్యక్రమంలో పద్మలత భర్త ఉదయ శీనయ్య, వారి కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.

కేంద్ర ప్రభుత్వ పథకాన్ని తమ పథకంగా చెప్పుకోవడం హేయం

విశాలాంధ్ర–ధర్మవరం: కేంద్ర ప్రభుత్వ పథకాన్ని రాష్ట్ర ప్రభు త్వం తన పథకంగా చెప్పుకోవడం హేయమైన చర్య అని బిజెపి పట్టణాధ్యక్షులు డిష్‌రాజు, జిల్లా ఉపాధ్యక్షులు గోట్లురూ చంద్ర, బీజేవైఎం జిల్లా ప్రధాన కార్యదర్శి నారాయణస్వామి యాదవ్ తెలి పారు. శనివారం ఆర్డిఓ కార్యాలయంలో కార్యాలయ ఇంచార్జ్ లక్ష్మీ దేవికి వినతిపత్రాన్ని అందజేశారు. అనంతరం వారు మాట్లా డుతూ బీజేపీ యువమోర్చా ఆధ్వర్యంలో రాష్ట్ర అధ్యక్షులు మిట్ట వంశీకృష్ణ పిలుపుమేరకు, మాజీ ఎమ్మెల్యే గోనుగుంట్ల సూర్యనారా యణ సూచనల మేరకు, జిల్లా అధ్యక్షులు రవితేజ రెడ్డి నాయక త్వంలో ఈ కార్యక్రమాన్ని చేపట్టడం జరిగిందన్నారు. రాష్ట్ర బీజేవైఎం పిలుపు మేరకు రాష్ట్రవ్యాప్తంగా అన్ని మండలాలు, పట్టణాలోనూ రేషన్ షాపుల్లో ప్రధానమంత్రి నరేంద్ర మోడీ ఫొటో లేకుండా రాష్ట్ర ప్రభుత్వం తమ పార్టీ స్టిక్కర్ వేసుకొని గొప్పలు చెప్పుకోవడం సరైన పద్ధతి కాదన్నారు. ఇప్పటికైనా ప్రతి రేషన్ షాపుల్లో, రేషన్ ఇచ్చే వ్యానుల్లో ప్రధానమంత్రి మోడీ ఫొటో ఉండేలా చర్యలు తీసు కోవాలని, లేకుంటే డిసెంబర్ 2వ తేదీ తామే ఆ బాధ్యత తీసుకొని స్టిక్కర్లను అతికిస్తామని తెలిపారు. కార్యక్రమంలో పట్టణ ప్రధాన కార్యదర్శులు రాప్తాటి రాము, దుస్సాకృష్ణ, జిల్లా మైనారిటీ మోర్చా ఉపాధ్యక్షులు నబి రసూల్, గంధమనేని నారాయణస్వామి, గిరిధర్, పరితాల దస్తగిరి, హరికృష్ణ, మల్లేనిపల్లి హరి పాల్గొన్నారు.

ఖాద్రీనృసింహుని సన్నిధిలో కోలాహలం

విశాలాంధ్ర–కదిరి: నవ నరసింహుని క్షేత్రాలలో కెల్లా భక్త ప్రహ్లాద సమేతంగా స్వయంభూగా వెలసిన శ్రీమత్ ఖాద్రీ లక్ష్మీనం సింహస్వామి వారి దర్శనానికి భక్తులు బారులు తీరారు. తెల్లవారు జాము నుండి కర్నాటక రాష్ట్రంలోని వివిధ ప్రాంతాల నుండి అధి కంగా వచ్చిన భక్తుల రద్దీతో కిక్కిరిసిన ఆలయ ప్రాంగణం, తిరు మాఢ వీధులు. ఆలయంలో కార్తీక మాసన్ని పురస్కరించుకొని విశ షంగా దీపాలు వెలుగించి,స్వామి వారికి తల నీలాలను, తూల భారం, మొక్కులు సమర్పించారు.

బీజేపీ కో కన్వీనర్‌గా వెంకట శివప్ప

విశాలాంధ్ర–లేపాక్షి: బీజేపీ హిందూపురం అసెంబ్లీ కోకన్వీనర్‌గా లేపాక్షి మండలం బిసల మానేపల్లి గ్రామానికి చెందిన వెంకట శివప్పను నియమిస్తు న్నట్లు బిజెపి రాష్ట్ర నాయకులు ప్రకటనలో తెలిపారు. ఈ సందర్భంగా వెంకట శివప్ప మాట్లాడుతూ తనపై నమ్మకం ఉంచి తనని అసెంబ్లీ కో కన్వీనర్‌గా నియమించిన రాష్ట్ర అధ్యక్షురాలు పురందేశ్వ రికి జిల్లా అధ్యక్షులు జిఎం శేఖర్ స్వామికి తనకు సహకరించిన ప్రతి ఒక్కరికీ కృతజ్ఞతలు తెలిపారు. పార్టీ బలోపేతానికి తనవంతు కృషి చేస్తానని తెలిపారు..

చేనేత కార్మిక సంఘం కార్యవర్గం ఎన్నిక

విశాలాంధ్ర–సోమందేపల్లి: మండల కేంద్రంలోని చేనేత, వ్యవసాయ, ఏఐటీయూసీ ప్రజా సంఘాల కార్యాలయంలో శని వారం వ్య.కా.సం జిల్లా ఉపా ధ్యక్షులు బాలస్వామి అధ్యక్షతన నూతన చేనేత కార్యవర్గాన్ని ఎన్నుకున్నారు. మండలాధ్యక్షు లుగా బండారు చెన్నకేశవులు, కార్యదర్శిగా అశోక్‌కుమార్, ఉపాధ్యక్షులుగా జింక నాగ రాజు, కమిటీ సభ్యులు రఫీ, చంద్రశేఖర్, శ్రీనివాసులు, రామాంజనేయులు, ఎస్.శ్రీరాములు, మంచాల ఆంజ నేయులు, రంగ నాథం, లక్ష్మీనారాయణ, దాసరి నారాయణస్వామి, పి.రామాంజి, టీరామ్, ఏ.శ్రీనివాసులు 15 మందితో కార్యవర్గ సభ్యులను ఎన్నుకోవడం జరిగిందని బాలస్వామి తెలియజేశారు.

విద్యార్థులకు వ్యాసరచన పోటీలు

విశాలాంధ్ర–బత్తలపల్లి: 56వ గ్రంథాలయ వారోత్సవాలు పురస్కరించుకొని శనివారం స్థానిక పాఠశాలలలో గ్రంథాలయ అధికారిని రాజేశ్వరి ఆధ్వర్యంలో విద్యార్థులకు వ్యాసరచన, చిత్ర లేఖనం పోటీలు నిర్వహించారు. విద్యార్థులలో నైపుణ్యం పెంపొం దించడానికి కార్యక్రమాలను నిర్వహిస్తున్నట్లు వివరించారు. పోటీల లో ప్రథమ స్థానం సాధించిన విద్యార్థులకు బహుమతులు పంపిణీ చేస్తామని వివరించారు.

వైభవంగా వేణుగోపాలస్వామి రథోత్సవం..

రథోత్సవానికి తిలకించడానికి భారీగాతరలివచ్చిన భక్తులు

విశాలాంధ్ర–పుట్టపర్తి: పట్టణంలో వేణుగోపాలస్వామి రథోత్సవం వైభవంగా జరిగింది. శనివారం నుంచి సత్యసాయిబాబా 98వ జయంతి వేడుకలు ప్రారంభమయ్యాయి. జయంతి వేడుకో సందర్భంగా ప్రశాంతి నిలయాన్ని విద్యుత్ దీప కాంతులతో ప్రత్యేక అలంకరణ చేశారు.ట్రస్ట్ సభ్యులు ఆర్జే రత్నాకర్ రథానికి ప్రత్యేక పూజలు నిర్వహించి ప్రారంభించారు. సత్తెమ్మ గుడి దగ్గర నుంచి ప్రశాంతి నిలయం వరకు రథాన్ని లాగారు. రథోత్సవంలో గరగర నృత్యం, కోలాటం, గురవయ్య నాట్యం, వివిధ రకాల వేషధారణలో విద్యార్థులు, అద్భుత నృత్యాలు చేశారు. జయంతి వేడుకలు సందర్భంగా 18వ తేదీ నుంచి 24వ తేదీ వరకు ప్రశాంతి నిలయంలో ఉచిత అన్నదానం కార్యక్రమం నిర్వహిస్తున్నారు. కార్యక్రమంలో శాసనసభ్యులు దుద్దుకుంట శ్రీధర్ రెడ్డి, మున్సిపల్ చైర్మన్ తుంగ ఓబుల్ పతి, మాజీ మంత్రి పల్లె రఘునాథ్ రెడ్డి, పట్టణ కన్వీనర్ రంగారెడ్డి,కాంగ్రెస్ నాయకులు కోట సత్యనారాయణ, సాముకోటి ఆదినారాయణ, డాక్టర్ గోపాల్ రెడ్డి, కౌన్సిలర్లు, పుర ప్రముఖులుతదితరులు పాల్గొన్నారు.

నాసిరకం కోడిగుడ్లు పంపిణీ...

విశాలాంధ్ర–అమడగూరు: స్థానిక మండల కేంద్రంలోని, మండల పరిధిలోని అన్ని ప్రభుత్వ పాఠశాలలలో, అంగన్వాడి సెంటర్లలో విద్యార్థినీ విద్యార్థుల కడుపు కొట్టి వారికి అందాల్సిన నాణ్యమైన గుడ్లను ఇవ్వకుండా, నాసిరకం కోడుగుడ్లులను ఇచ్చి కాంట్రాక్టర్లు భారీ సొమ్ము చేసుకుంటున్నారు. సంబంధిత అధికారులు మాత్రం విషయాన్ని గాలికి వదిలేసి, చూసి చూడనట్లుగా నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారని, ఇదివరలోనే పలుమార్లు ఫ్రంట్ అండ్ ఎలక్ట్రానిక్ మీడియాలలో ప్రచురించిన, అధికారుల నుండి స్పందన లభించడం లేదని మండల ప్రజలు ఆగ్రహం వ్యక్తం చేశారు. ఇప్పటికైనా సంబంధిత అధికారులు విద్యార్థిని విద్యార్థులకు జరుగుతున్న అన్యాయాన్ని దృష్టిలో పెట్టుకొని వారికి న్యాయం జరిగే విధంగా తగు చర్యలు తీసుకోవాలని మండల ప్రజలు కోరుతున్నారు.

పెనుగొండలో ఘనంగా నాగ ప్రతిష్ఠాపన

విశాలాంధ్ర–పెనుకొండ: పెనుకొండ పట్టణం, భోగసముద్రం చెరువు వద్ద శని వారం నాగులకట్ట ప్రతిష్టాపన పూజా కార్యక్రమంలో టిడిపి సత్యసాయి జిల్లా అధ్యక్షులు, మాజీ ఎమ్మెల్యే, బికే పార్థసారథి, కుమారుడు సాయి కళ్యాణ్ పాల్గొన్నారు. కార్యక్రమంలో టీడీపీ నాయకులు రవి శంకర్, సిద్దలింగప్ప, రొద్దం నరసింహులు, చిన్న వెంకట రాముడు, కేశవయ్య, వార్డ్ కౌన్సిలర్లు గిరి, గీత హనుమంతు, రఘువీర చౌదరి, రామ లింగ, సంజీవరెడ్డి, కన్నాస్వామి, లక్ష్మినారాయణరెడ్డి, సూర్యనారాయణరెడ్డి, పాల్గొన్నారు.

ఫోక్సో కేసులో నిందితుడి అరెస్ట్..

విశాలాంధ్ర–పరిగి: మండలంలో బాలికపై అఘాయిత్యానికి పాల్పడి ఫోక్సోకేసులో తప్పించుకుని తిరుగుతున్న ముద్దాయి తిప్పేస్వామిని సేవ మందిర్ వద్ద అరెస్టు చేసి నట్లు డి.ఎస్.పి హుస్సేన్ పీరా, ఎస్ఐ నరేంద్ర తెలిపారు. అనంతరం నిందితుడిని హిందూ పురం అదనపు జిల్లా జ్యుడీషియల్ కోర్టులో హాజరుపరచగా కోర్టు నిందితునికి 14 రోజులు రిమాండ్ విధించగా సబ్ జైలుకు తరలించారు.

వైద్య సేవలకు అధిక ప్రాధాన్యమిచ్చిన ముఖ్యమంత్రి

విశాలాంధ్ర–కదిరి: ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి వైద్య సేవలకు అధిక ప్రాధాన్యత ఇచ్చారని ఎమ్మెల్యే పీవీ సిద్దారెడ్డి పేర్కొన్నారు. శనివారం 9వ వార్డులో 80లక్షలతో నిర్మించిన అర్బన్ హెల్త్ సెంటర్ ప్రారంభించిన అనంతరం ఆయన మాట్లాడుతూ పేద ప్రజలకు నాణ్యమైన వైద్య సేవలు అందించడానికి మారుమూల ప్రాంతాల్లో కూడా ప్రభుత్వ ఆసుపత్రులు నిర్మించారన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ శ్రీ హరి బాబు పట్టణ అధ్యక్షులు కొలిమి జిలాన్, కౌన్సిలర్లు రంగారెడ్డి, రాంప్రసాద్, వైకాపా నాయకులు ప్రణీత్ రెడ్డి, ఆలయ కమిటీ చైర్మన్ జెరిపిటి గోపాలకృష్ణ, ఏఈలు సుదర్శన్ సందీప్ పాల్గొన్నారు.

ప్రతి రేషన్ షాపులో ప్రధాని ఫొటో పెట్టాలి

తహసీల్దార్ కార్యాలయం ఎదుట బిజెపి నిరసన

విశాలాంధ్ర–గోరంట్ల: మండలంలోని ప్రతి రేషన్ షాప్ లోను ప్రధాని నరేంద్ర మోడీ ఫోటో చిత్రపటాన్ని ఉంచాలని బిజెపి నాయకులు స్థానిక తాసిల్దార్ కార్యాలయం ఎదుట నిరసన వ్యక్తం చేస్తూ, తహసిల్దార్ రంగనాయకులకు వినతి పత్రం సమర్పించారు. గోరంట్ల మండలంలో బీజేవైఎం రాష్ట్ర అధ్యక్షులు మిట్ట వంశీకృష్ణ పిలుపు మేరకు శ్రీ సత్యసాయి జిల్లా బిజెపి అధ్యక్షుడు జిఎం. శేఖర్ ఆదేశాలతో జిల్లా యువ మోర్చా అధ్యక్షులు రవితేజ రెడ్డి నాయకత్వంలో యువమోర్చా జిల్లా కార్యదర్శి కాచర్ల హరీష్ అధ్వర్యంలో గోరంట్ల మండలం తాసిల్దార్ కార్యాలయం వద్ద కేంద్ర ప్రభుత్వం గత దేశవ్యాప్తంగా కరోనా సమయం నుండి ఇప్పటి వరకు ఇస్తున్న మన భారత ప్రధానమంత్రి నరేంద్ర మోడీ ప్రవేశపెట్టిన గరీబ్ కల్యాణ యోజన పథకం ద్వారా నిరుపేదలకు ఉచిత బియ్యాన్ని అందిస్తున్న తరుణంలో రాష్ట్ర ప్రభుత్వం ఇస్తున్న బియ్యాన్ని ఇవ్వకుండా కేవలం కేంద్ర ప్రభుత్వం ఇస్తున్న ఉచిత బియ్యాన్ని ప్రజలకు ఇస్తున్నారన్నారు, ఇందులో భాగంగా ప్రతి స్టోర్ డీలర్ వాళ్ళు నరేంద్ర మోడీ ఫోటో పెట్టాలని యువమోర్చా డిమాండ్ చేస్తుందన్నారు, ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షులు ఈశ్వర్ రెడ్డి,అసెంబ్లీ కన్వీనర్ మేదర శ్రీనివాసులు,కిసాన్ మోర్చా రాష్ట్ర కార్యవర్గ సభ్యులు శంకర్ రెడ్డి,ఓబీసీ మోర్చా కార్యదర్శి శంకర్,ఎస్సీ మోర్చా జిల్లా ఉపాధ్యక్షులు నరసింహులు,లక్ష్మరసు, కాటేపల్లి నరేష్ ,క్రొరు ఆంజనేయులు, రామంజి, అచ్చు,వెంకటేష్, బండ శీను, కర్ణ వెంకటేష్,నున్నా అరుణ్, మండల బిజెపి నాయకులు పాల్గొన్నారు.

ధర్మవరం రోడ్ల పరిస్థితి గుంతలమయం

జనసేన పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి చిలకం మధుసూదన్ రెడ్డి

విశాలాంధ్ర–ధర్మవరం: ధర్మవరం రోడ్ల పరిస్థితి గుంతల మయంగా మారిందని, వాహనదారులు, బస్సులు, టూవీలర్లు, బాటసారులు ఎన్నో ఇబ్బందులు ఎదుర్కొంటు న్నారని జనసేన పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి చిలకం మధుసూదన్ రెడ్డి పేర్కొన్నారు. శనివారం వారు జనసేన, తెలుగుదేశం పార్టీల ఉమ్మడి సారథ్యంలో "గుంతల ఆంధ్ర ప్రదేశుకు దారేది" అనే కార్యక్రమంలో భాగంగా పట్టణంలోని మార్కెట్ యార్డ్ దగ్గర గల రోడ్డు పరిస్థితిని క్షుణ్ణంగా పరిశీలించారు. అనంతరం వారు మాట్లాడుతూ ధర్మవరం ద్వారా అనంతపురం, కదిరి, చెన్నైకు అనుసంధానం గల రోడ్డును బాగు చేయలేకపోవడం దారుణం అన్నారు. అలాగే ధర్మవరం మండలంలో ధర్మారం నుంచి అప్పరా చెరువు గొట్లురు,ముస్తూరు రోడ్ల దుస్థితి కూడా చాలా దారుణంగా ఉందని వారు ఆగ్రహం వ్యక్తం చేశారు. రోడ్ల నిర్మాణం జరగకపోవడం వల్ల అనేక ప్రమాదాలు జరుగుతున్నాయని అక్కడి స్థానికులు చిలక మధుసూదన్ రెడ్డికి విన్నవించారు. ఆర్టీసీ డ్రైవర్లు కూడా రోడ్ల పరిస్థితి ఇలా ఉంటే, తమ పరిస్థితి ఎలా ఉంటుందో ఊహించుకోవాలని తెలిపారు. ప్రయాణికులు కూడా ఎన్నో ఇబ్బందులు ఎదుర్కొంటు న్నారని తెలిపారు. కార్యక్రమంలో జనసేన పార్టీ నాయకులు, కార్యకర్తలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

ఎంఈఓ కార్యాలయాన్ని తనిఖీ చేసిన డీఈఓ

విశాలాంధ్ర–ధర్మవరం: పట్టణంలోని ఎంఈఓ కార్యాలయాన్ని డీఈవో మీనాక్షిదేవి శనివారం ఆకస్మికం గా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా వారు పది సంవత్సరాలుగా గల పలు రికార్డులను వారు పరిశీలిం చారు. ఇందులో భాగంగా ఎంఈఓ ఆఫీస్ నిధులు, ఉపాధ్యాయుల సర్వీస్ రిజిస్టర్లు, మధ్యాహ్న భోజనానికి సంబంధించిన నిధులు, జగనన్న విద్యా కానుక ఒకటి నుండి నాలుగు, మండలమునకు సంబంధించిన ఇతర అంశాలను వారు తనిఖీ చేశారు. అనంతరం డిఈఓ మీనాక్షి దేవి మాట్లాడుతూ రికార్డులను ఎప్పటికప్పుడు క్రమ పద్ధతిలో ఉంచాలని, ప్రభుత్వ సంక్షేమ పథకాలను విద్యార్థులకు అందేలా మరింత చొరవ చూపాలని తెలిపారు. ఎప్పటికప్పుడు ప్రాథమిక ఉన్నత పాఠశాలలను ఆకస్మికంగా తనిఖీ చేస్తూ, ఉపాధ్యాయులకు తగిన సూచనలు ఇవ్వాలని తెలిపారు. ప్రతి పాఠశాలలో విద్యార్థులకు ప్రవేశపెట్టిన ప్రతి పథకం అందేలా చూడాల్సిన బాధ్యత ఎంఈవోలదేనని తెలిపారు. పాఠశాలల్లో ఏదైనా తప్పిదాలు జరిగితే సంబంధిత హెచ్ఎంకి లేదా వ్యక్తికి వెనివెంటనే మెమో ఇచ్చి సంజాయిషీ అడగాలన్నారు. విద్యార్థుల తల్లిదండ్రుల ద్వారా ఎటువంటి ఫిర్యాదులు వచ్చినా కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో డీఈఓ ఆఫీస్ ఎడి. నాగరాజు, సూపరెంటెంట్ ప్రసాద్, సీసీలు సురేష్ నాయక్, నాగరాజు, మండల విద్యాశాఖ అధికారులు గోపాల్ నాయక్, రాజేశ్వరి దేవి, ఎంఈఓ సిబ్బంది పాల్గొన్నారు.

విశాలాంధ్ర అనంతపురం/సత్యసాయి
www.visalaandra.com
కర్నూలు, ఆదివారం 19, నవంబర్ 2023

సౌత్ జోన్ కబడ్డీ పోటీలకు మంగళకర కాలేజీ విద్యార్థిని ఎంపిక

విశాలాంధ్ర-పుట్టపర్తి : పుట్టపర్తి మండల పరిధిలోని జగరాజు పల్లి మంగళకర డిగ్రీ కళాశాల విద్యార్థిని సౌత్ జోన్ కబడ్డీ పోటీలకు ఎంపికైనట్లు మంగళకర డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ తెలిపారు. కళాశాలలో డిగ్రీ బీకాం ద్వితీయ సంవత్సరం చదువుతున్న కే ధరణి ఇటీవల గుంతకల్లులో జరిగిన ఇంటర్ యూనివర్సిటీ కబడ్డీ పోటీలలో పాల్గొని యూనివర్సిటీ జట్టుకు ఎంపికైనట్లు తెలిపారు. ఈనెల 22న తమిళనాడు అలిగప్ప యూనివర్సిటీలో జరిగే సౌత్ జోన్ కబడ్డీ పోటీలలో ఎస్కే యూనివర్సిటీ తరపున ధరణి పాల్గొననుంది. ఈ సందర్భంగా మంగళకర డిగ్రీ కళాశాల కరస్పాండెంట్ సురేష్ కుమార్, ఏవో జయచంద్ర రెడ్డి, ప్రిన్సిపల్ ఏ రమేష్ బాబు అధ్యాపక బృందం విద్యార్థినిని అభినందించారు.

నేమకల్లులో కార్తీక మాసం పూజలు

విశాలాంధ్ర-బొమ్మనహాల్: మండలంలోని నేమకల్లు గ్రామంలో వెలిసిన ఆంజనేయ స్వామికి కార్తీక మాసం మొదటి శనివారం విశేష పూజలు నిర్వహించారు. ప్రధాన అర్చకులు అనిల్ కుమార్ చార్యులు పూజ కార్యక్రమాలు నిర్వహించారు. వేకువజామున సుప్రభాత సేవ,పంచామృత అభిషేకం నిర్మల్య విసర్జన, విష్ణు పారాయణం, అష్టోత్తర శతనామావళి పూజలు నిర్వహించి వెండి కవచం, పుష్పలంకరణ చేసి నైవేద్యం సమర్పించి అనంతరం మహామంగళ హారతి ఇచ్చారు. వందలాది భక్తులు స్వామివారిని దర్శించుకుని తీర్థప్రసాదాలు స్వీకరించారు. అలయ నిర్వాహకులు అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. అనంతరం ఆలయావరణలో స్వామివారి పల్లకి సేవ నిర్వహించారు. కార్యక్రమంలో దేవదాయ శాఖ అధికారి నరసింహారెడ్డి, ఆలయ సిబ్బంది ఓబన్న ,సర్పంచ్ పరమేశ్వర ,మాజీ ఆలయ ధర్మకర్తలు వన్నూరు స్వామి, శాంతయ్య, అన్నదాన కమిటీ చైర్మన్ రామాం జనేయులు ఎంపీటీసీ చిక్కన్న, ఉప సర్పంచ్ తిమ్మప్ప పాల్గొన్నారు.

నేడు గుడిబండ మండలంలో కాంగ్రెస్ ముందడుగు..

విశాలాంధ్ర-గుడిబండ: గుడిబండ మండలంలోని ముత్తుకూరు.గుణే మోరబాగల్. గ్రామపంచాయతీ లోని గ్రామాలలో ప్రజా ఆశీస్సులు కోరుతూ కాంగ్రెస్ ముందడుగు కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు మండల అధ్యక్షుడు నాగరాజు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆదివారం మండలంలోని మద్దనకుంట. కురుబరపల్లి.వడ్రహట్టి. మందలపల్లి తాండ. ముత్తుకూరు. ఉప్పరపల్లి.ఇటికేపల్లి. మీదిగా గుణే మోరబాగల్. హూస్సేన్ పురం.ఆచార్యపాలెం. గ్రామాలలో ప్రజాఆశీస్సులు కోరుతూ కాంగ్రెస్ పార్టీ ముందడుగు కార్యక్రమం కొనసాగుతుందని ఈ కార్యక్రమానికి శ్రీ సత్యసాయి జిల్లా అధ్యక్షుడు మాజీ ఎమ్మెల్యే సుధాకర్ పాల్గొంటారని తెలిపారు. మండలంలోని కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు పాల్గొని విజయవంతం చేయాలని కోరారు.

గుంతల రోడ్లు.. పూడ్చలేని ప్రభుత్వం

టిడిపి జనసేన ఆధ్వర్యంలో నిరసన కార్యక్రమం

విశాలాంధ్ర-గోరంట్ల: రోడ్లు ఎక్కడ చూసినా గుంతలు పడి అధ్వానంగా మారిన ప్రభుత్వం పట్టించుకున్న పాపాన పోలేదని వెంటనే ప్రభుత్వం కళ్లు తెరిచి గుంతలు పూడ్చాలని డిమాండ్ చేస్తూ టిడిపి మరియు జనసేన పార్టీల ఆధ్వర్యంలో శనివారం గోరంట్ల పట్టణంలో నిరసన కార్యక్రమం నిర్వహించారు, ఈ సందర్భంగా రాష్ట్ర తెలుగుదేశం పార్టీ ఆదేశాల మేరకు రాష్ట్రంలో రోడ్ల దుస్థితిపై టిడిపి, జనసేన ఉమ్మడి కార్యాచరణలో భాగంగా గంతలు విప్పు గుంతలు చూడు నిరసనలో భాగంగా శ్రీ సత్య సాయి జిల్లా అధ్యక్షులు పెనుగొండ నియోజకవర్గ ఇన్చార్జ్ బీకే. పార్థసారథి ఆదేశాల మేరకు గోరంట్ల పట్టణంలోని 4వ వార్డు గోరంట్ల సంత మార్కెట్ వీధిలో మరియు కసిరెడ్డిపల్లి వద్ద ఉన్న పెద్ద వంక పైన ఉన్న గుంతలను చూపిస్తూ నిరసన కార్యక్రమం నిర్వహించారు, ఈ సందర్భంగా ప్రభుత్వం ఏర్పడిన తర్వాత అభివృద్ధిపై పట్టించుకోవడంలేదని కేవలం ప్రతిపక్షాల గొంతు నొక్కడినే ధ్యేయంగా పనిచేస్తూ అక్రమ కేసులు బనాయిస్తూ భయభ్రాంతులకు గురిచేస్తోందని ఆరోపించారు, పెనుకొండ ఎమ్మెల్యే మాల గుండ్ల శంకర నారాయణ కూడా నియోజకవర్గంలో రోడ్లపై నిర్లక్ష్యంగా వ్యవహరిస్తూ పట్టించుకోవడంలేదని ఆరోపణలు చేశారు, అదేవిధంగా కదిరి రోడ్డులోని కసిరెడ్డిపల్లి వంక వద్ద గల కాజ్ వే పై ఇప్పటికే ఎన్నో ప్రమాదాలు జరిగిన ప్రాణాలు పోగొట్టుకుంటున్న ఆర్అండ్‌బి శాఖ అధికారులు పట్టించుకోవడంలేదని ఆరోపించారు. కార్యక్రమంలో టిడిపి మండల ప్రధాన కార్యదర్శి అశ్వర్థ రెడ్డి, మైనార్టీ సెల్ సహాయ కార్యదర్శి అజ్మ తుల్లా, బీసీ సెల్ ప్రధాన కార్యదర్శి గిరిధర్ గౌడ్, టిడిపి జిల్లా కార్యదర్శి బీరే వేణుగోపాల్ రాయల్, జయరాం,, నరేంద్ర రాయల్, మని శేఖర్ రెడ్డి, నరేష్ కుమార్ యాదవ్, అగిసం భరత్ కుమార్, మాజీ వార్డు సభ్యులు శ్రీనివాసులు, కురువ మల్లికార్జున, కార్తీక్ యాదవ్, బండారు బాలకృష్ణ, నరసింహులు, సోమశేఖర్, జనసేన నాయకులుజిల్లా కార్యదర్శి సురేష్, సంయుక్త కార్యదర్శి వెంకటేష్, మండల అధ్యక్షుడు సంతోష్ పాల్గొన్నారు.

న్యాయవాది మృతి పట్ల బార్ అసోసియేషన్ సంతాపం..

విశాలాంధ్ర-హిందూపురం: స్థానిక న్యాయవాది మాధవయ్య(53) మృతి పట్ల స్థానిక న్యాయవాదుల సంఘం ఆధ్వర్యంలో శుక్రవారం నివాళులర్పించారు. మాధవయ్య గత కొంతకాలంగా అనారోగ్య సమస్యలతో బాధపడు తుండగా, బెంగళూరు తదితర ప్రాంతాల్లో చికిత్సలు చేయించారు. అయినప్ప టికీ నయం కాకపోవడంతో మృతి చెందినట్లు కుటుంబ సభ్యులు తెలిపారు. మృతుడికి భార్య కుమారుడు ఉన్నారు. కార్యక్రమంలో అసోసియేషన్ అధ్యక్ష కార్యదర్శులు నాగరాజు, హితయతుల్లా, ఏపీపీఇందాద్‌ల న్యాయవాదులు పాల్గొన్నారు.

శ్రీ చైతన్యలో నాసా కిడ్స్ ఏజీఎం పంపిణీ..

విశాలాంధ్ర-జేఎన్టీయూఏ: అనంతపురం పట్టణంలోని కక్కలపల్లి కాలనీలో శ్రీ చైతన్య బాలుర రెసిడెన్స్ బ్రాంచ్-3లో శనివారం నాసా కిడ్స్‌ను ఏజీఎం సుబ్బా రెడ్డి, ప్రిన్సిపల్ వెంకటేష్ పంపిణీ చేశారు. అనంతరం ఏజీఎం మాట్లాడుతూ.. నాసా ప్రాజెక్ట్ విద్యార్థుల్లో దాగి ఉన్న సృజనాత్మక జ్ఞాన సంపదను, పరిశోధాత్మక అధ్య యనాలను పెంపొందించేందుకు ప్రోత్సాహకంగా నాసా అమెరికా 90 మంది విద్యార్థులకు పుస్తకాలు, టీ షర్ట్స్, బ్యాడ్జ్‌ను అందజేశారన్నారు. ఎంపికైన విద్యా ర్థులు విశ్వంపై పరిశోధనలు చేసేందుకు నాసా అవకాశాన్ని సద్వినియోగం చేసు కుని విజయఫలాలను సాధించాలన్నారు. విద్యార్థుల ప్రాజెక్టును అమెరికాకు పంఎ అత్యుత్తమ ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు ప్రోత్సాహకాలు ఇవ్వనున్నమని తెలిపారు. కార్యక్రమంలో ఖలందర్, కోఆర్డినేటర్ నాగభూషణం, డీన్ చిరంజీవి, నాసా ఇంచార్జ్ మకరజ్యోతి, శివలక్ష్మి, ఉపాధ్యాయ బృందం, విద్యార్థులు పాల్గొన్నారు.

చిత్రలేఖనంలో నైపుణ్యం పెంపుకోవాలి

గ్రంథాలయ అధికారిని. అంజలి సౌభాగ్యవతి, రిటైర్డ్ హెచ్ఎం.ముత్యాలప్ప

విశాలాంధ్ర-ధర్మవరం: చిత్రలేఖనంలో మరింత నైపుణ్యాన్ని పెంపొందించుకోవాలని గ్రంథాలయ అధికారిని అంజలి సౌభాగ్యవతి, రిటైర్డ్ హెచ్ఎం. ముత్యాలప్ప, టీచర్ శివ తెలిపారు. గ్రంథాలయ 56వ వారోత్సవాలు భాగంగా 5వ రోజు శనివారం పట్టణంలోని బాబు జగ్జీవన్ రామ్ నగర్‌లో గల ప్రధాన పౌర శాఖ గ్రంథాలయంలో చిత్రలేఖన పోటీలను నిర్వహించారు. అనంతరం వారు మాట్లాడుతూ ప్రతిఒక్కరూ సమయాన్ని వృధా చేయకుండా, గ్రంథాలయంలోని వివిధ రకాల పుస్తకాలను అధ్యయనం చేయుట ద్వారా జీవితంలో ఉన్నత స్థాయికి చేరుకోగలుగుతారని తెలిపారు. గ్రంథాల యాలలో సభ్యత్వం పొందడానికి ఆధార్ కార్డు సమర్పించాలని, దాతల ద్వారా విరాళాలు కూడా సేకరించడం జరుగు తుందని తెలిపారు. చిత్రలేఖనంలో జాతీయ నాయకుల పోటీలు నిర్వహించామని దాదాపు 150 మంది విద్యార్థులు పాల్గొనడం సంతోషించదగ్గ విషయమని తెలిపారు. ఈ చిత్రలేఖన పోటీలు వల్ల విద్యార్థులలో సృజనాత్మక వెలికితీసేందుకు ఎంతగానో ఉపయోగపడతాయని తెలిపారు. కార్యక్రమంలో గ్రంథాలయ సిబ్బంది రమణ నాయక్, శివమ్మ, గంగాధర్, ముకుంద, అధిక సంఖ్యలో పాఠకులు, విద్యార్థులు పాల్గొన్నారు.

ఉచిత మెగా వైద్య శిబిరం సద్వినియోగం చేసుకోండి

యువర్స్ ఫౌండేషన్ అధ్యక్షులు వైకే. శ్రీనివాసులు

విశాలాంధ్ర-ధర్మవరం: పట్టణంలోని ప్రభుత్వ బాలికల జూనియర్ కళాశాలలో ఆదివారం ఉదయం 9 గంటల నుండి మధ్యాహ్నం ఒంటిగంట వరకు ఉచిత మెగా వైద్య శిబిరము నిర్వహిస్తున్నట్లు ఫౌండేషన్ అధ్యక్షుడు వై కే శ్రీనివాస్, కార్యదర్శి సుంకు బదిరి సుకుమార్, కోశాధికారి రాధాకృష్ణ, క్యాంపు చైర్మన్ జయరామ్, బండి నాగేంద్ర తెలిపారు. అనంతరం అధ్యక్ష, కార్యదర్శులు మాట్లాడుతూ ఈ శిబిరంను యువర్స్ ఫౌండేషన్, కావేరి హాస్పిటల్-బెంగళూరు వారి సహకారంతో నిర్వహిస్తున్నట్లు వారు తెలిపారు.ఈ శిబిరంలో యూరాలసిస్ట్, కార్డియాలజిస్ట్, ఆర్థోపెడిక్ సర్జన్ అను వైద్యులచే రోగులకు వైద్య చికిత్సలను అందించబడునని తెలిపారు. అదేవిధంగా మూత్ర పిండములో వాటికి సంబంధించిన వ్యాధులు, మూత్రపిండములో రాళ్లు, బిపి, గుండె జబ్బులు, ఎముకలు, కీళ్ల వ్యాధులు, మెడ నొప్పి, నడుము నొప్పి, సయాటికా, తదితర రోగములకు కూడా వైద్య చికిత్సలను అందించబడును తెలిపారు. కావున ఈ అవకాశాన్ని పట్టణ, గ్రామీణ ప్రాంతాలలోని పేద ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని వారు తెలిపారు.

వైసీపీ బీమా తక్షణ సహాయం అందజేత

విశాలాంధ్ర-చిలమత్తూర్ రూరల్: మండలంలోని మరసల పల్లి పంచాయతీ దోరణాల పల్లి గ్రామంలో అనారోగ్యం కారణంగా ఆ గ్రామవాసి ఎస్. సాయినాథ్ రెడ్డి శనివారం మరణించినారు. దీంతో నామినీ అయిన అతని భార్య కృష్ణవేణికు దహన ఖర్చులకు వైయస్ఆర్ బీమా తక్షణ సాయం కింద రూ.10 వేలు అందించారు. కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ వెంకటమ్మ, గ్రామ పంచాయితీ వైసీపీ నాయకులు అయిన వీరప్ప, పాలేపల్లి సుధాకర్ రెడ్డి, ముద్దిరెడ్డిపల్లి గోవింద రెడ్డి , సచివాలయ సిబ్బంది, గ్రామ నాయకులు, వాలంటీర్స్ పాల్గొన్నారు.

అఖిల భారత సహకార వారోత్సవాలు

విశాలాంధ్ర-పెనుకొండ: పెనుకొండ పట్టణంలో శనివారం ఇస్లాపురం సహకార సంఘం నందు అఖిల భారత 70వ సహకార వారోత్సవాలను సహకార సంఘం అధ్యక్షులు సల్లా సూర్యప్రకాశరెడ్డి అధ్యక్షతన ఘనంగా నిర్వహించారు. ముఖ్య అతిథిగా పెనుకొండ సబ్ డివిజినల్ సహకార ఆడిటర్ జూనియర్ ఇన్స్పెక్టర్ రవి ఎడిసిసి బ్యాంకు మేనేజర్. నాగభూషణం బ్యాంకు సూపర్ వైజర్ నితిన్ విశ్వనాథ్. అసిస్టెంట్ మేనేజర్ రంగలక్ష్మమ్మ ఈ కార్యక్రమనికి ముఖ్య అతిథి గా విచ్చేసిన ఆడిటర్ రవి మాట్లాడు తు సొసైటీ అందిస్తున్న సేవలు. నూతనంగా సవరణ చేసిన చట్ట సవరణలు గురించి. మరియు పబ్లిక్ ప్రైవేట్ రంగాలతో సహకార భాగస్వామ్యంను బలోపేతం చేయడంతో దిశానిర్దేశం చేశారు.

ముందుగా డ్రైనేజీలు నిర్మించాలి..

విశాలాంధ్ర-పెనుకొండ: పెనుకొండ నగర పంచాయతీలో నిర్మిస్తున్న రోడ్లకు మడకశిర రోడ్డులో చాలా చోట్ల డ్రైనేజీలు నిర్మించకుండా రోడ్డు మాత్రమే నిర్మిస్తున్నారని.. తొలుత డ్రైనేజీల నిర్మించాలని శనివారం మడకశిర రోడ్‌లో ఉన్న కొందరు కాలనీవాసులు రోడ్డు మీదకు వచ్చి నిరసన తెలిపారు. పనులను అడ్డగించారు తర్వాత ఆర్అండ్‌బి డిఈ నాగరాజును ఫోన్లో సంప్రదించగా కచ్చితంగా డ్రైనేజీలు నిర్మిస్తామని తెలపడంతో వారు నిరసన విరమించారు.

గుడికట్ల సంబరాలను విజయవంతం చేయండి

విశాలాంధ్ర-తాడిమర్రి: అనంతపురంలో ఆదివారం జరిగే కురబల గుడి కట్ల సంబరాలను ప్రతిఒక్కరూ పాల్గొని విజయవంతం చేయాలని తాడిమర్రి మాజీ ఎంపీటీసీ అశ్వత్ గౌడ్ కోరారు. శనివారం మాట్లాడుతూ తాడిమర్రి మండల కేంద్రం చుట్టుపక్కల గ్రామాల కురువలంతా ఈ వైభవంలో తప్పక పాల్గొని తమ ఐక్యతను చాటిచెప్పాలని తెలిపారు. ఈ వైభవానికి వచ్చిన గ్రూపులకు, పెద్దలకు, కురుబ కులస్తులకు, గురవయ్యలకు, గురు మల్లెలకు, డోలుల వారికి, చిన్న పిల్లలకు, పెద్దలకు ఎటువంటి ఇబ్బంది కలగకుండా అన్నప్రసాదాలు, తాగునీటి సౌకర్యం కూడా కల్పించడం జరిగిందన్నారు. కావున కురవ కులస్తులు పెద్దఎత్తున తరలిరావాలని కోరారు.

దౌర్భాగ్య స్థితిలో రహదారులు

విశాలాంధ్ర-కదిరి: వైకాపా ప్రభుత్వంలో ప్రధాన రహదారులు సైతం దౌర్భాగ్య స్థితిలో దర్శనమిస్తున్నాయని తెదేపా అభ్యర్థి కందికుంట వెంకట ప్రసాద్ తెలిపారు. శనివారం ఆయన నివాసంలో ఏర్పాటు చేసిన టీడీపీ జనసేన శ్రేణుల ఆధ్వర్యంలో గుంతల ఆంధ్రప్రదేశ్ కు దారేది కార్యక్రమంపై ఆయన మాట్లాడుతూ వైకాపా ప్రభుత్వంలో గడచిన నాలుగున్నరేళ్లుగా రహదారులు దౌర్భాగ్య స్థితిలో ఉన్నాయన్నారు. సంక్షేమం ముసుగులో అభివృద్ధిని విస్మరించిన ఏకైక ప్రభుత్వం వైకాపా అన్నారు. ప్రజల యొక్క అవసరాలను తీర్చే రహదారుల అభివృద్ధిని విస్మరించిన రాష్ట్ర ప్రభుత్వానికి గుర్తు చెయ్యడానికి ప్రధాన రహదారి కోనేరు వద్ద నిరసన కార్యక్రమం నిర్వహిస్తామని తెలిపారు.గడచిన నాలుగేళ్లు గా రోడ్లలలో మోకాలు లోతు గుంతలు ఏర్పడి దుర్భరమైన పరిస్థితులలో ఉందన్నారు. ఇప్పటికైనా పాలకులు, సంబంధిత ఉన్నత అధికారులు స్పందించి దౌర్భాగ్య స్థితిలో ఉన్న రహదారులకు కనీసం మరమ్మత్తులు చేపట్టాలని ఆయన కోరారు.ఈ కార్యక్రమంలో జనసేన పార్టీ ఇంచార్జ్ భైరవ ప్రసాద్, నాగేంద్ర కుమార్, చలపతి, లక్ష్మణ్ తదితరులు పాల్గొన్నారు.

రెండు ఇసుక టిప్పర్లు స్వాధీనం

విశాలాంధ్ర-యాడికి: తాడిపత్రి సమీపంలోని పెన్నానది నుండి అక్రమంగా ఇసుకను తరలిస్తున్న రెండు ఇసుక టిప్పర్లను వేములపాడు క్రాస్ వద్ద ఎస్ఐ గురు ప్రసాద్ రెడ్డి పట్టుకుని రెండు ఇసుక టిప్పర్లను మైండ్స్ అండ్ జియాలజీ అధికారులకు అప్పగించడం జరిగింది.

విద్యార్థులకు క్రీడా పోటీలు

విశాలాంధ్ర-లేపాక్షి: జాతీయ గ్రంథాలయ వారోత్సవాల్లో భాగంగా శనివారం ఉదయం మండలంలోని పరిధిలోని చోళసముద్రం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల, ప్రాథమిక పాఠశాలల లో విద్యార్థులకు క్రీడా పోటీలను నిర్వహించారు. ఈ సందర్భంగా వ్యాసరచన, వకృత్వ పోటీలు, చిత్రలేఖనం, క్విజ్, క్రీడా పోటీలను నిర్వహించారు. అనంతరం ఉపాధ్యాయుడు చంద్రశేఖర్ మాట్లాడుతూ ఈ పోటీలు నిర్వహించడం వలన విద్యార్థులకు పోటీతత్వం అలవడుతుందన్నారు. క్రీడల్లో గెలుపొందిన విద్యార్థులకు బహుమతులను ప్రదానం చేశారు. కార్యక్రమలో గ్రంథాలయాధికారి జయసింహరాజు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

బాలల హక్కుల వారోత్సవాలు

విశాలాంధ్ర-లేపాక్షి: స్థానిక కస్తూరిభా గాంధీ బాలికల విద్యాలయం నందు శనివారం ఉదయం ఐసిడియస్ ఆధ్వర్యంలో బాలల హక్కుల వారోత్సవాలను నిర్వహించారు. ఎస్ఓ నీలిమా మాట్లాడుతు బాలల హక్కులు-పరిరక్షణ, బాల్య వివాహాల వలన కలిగే అనర్థాలు, చదువు యొక్క ప్రాముఖ్యత గురించి తదితర విషాయలపై వివరించారు. కార్యక్రమంలో జిల్లా చైల్డ్ ప్రొటెక్షన్ సోషియల్ వర్కర్ వెం కటకుమార్, సిహెచ్ఎల్ కౌన్సిలర్ సురేష్కుమార్, సూపర్వైజర్లు శ్రీలక్ష్మి, మంజుళ, అంగన్వాడి కార్యకర్తలు, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు..

ప్రధాని స్టిక్కర్లను అతికించండి..

విశాలాంధ్ర-లేపాక్షి: మండలం యువ మోర్చా అధ్యక్షుడు రాజు అధ్యక్షతన రాష్ట్రంలోని స్టిక్కర్ల ప్రభుత్వంపై నిరసన వ్యక్తం చేశారు. శనివారం ఉదయం బిజెపి నాయకులతో కలిసి డిప్యూటీ తాసిల్దార్ కుమారస్వామి రెడ్డికి వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రధానమంత్రి కరోనా కష్టకాలం నుంచి ఇప్పటివరకు ఇంకో ఐదు సంవత్సరాలు వరకు ప్రతి పేదవారికి ఉచితంగా బియ్యాన్ని అందజేయడం జరుగుత్నుదన్నారు. ఇందులో భాగంగా మన రాష్ట్ర ప్రభుత్వం ప్రజల సొమ్ముతో ట్రక్కులను కొనుగోలు చేసి వాటిపైన సీఎం జగన్మోహన్ రెడ్డి పొటో ప్రదర్శిస్తూ కేంద్ర ప్రభుత్వం ఇస్తున్న బియ్యాన్ని తామే ఇస్తున్నామంటూ ప్రచారం చేసుకుంటూ ప్రజలకు తప్పుడు ప్రచారాన్ని చేస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. ప్రధానమంత్రి ఫోటో వాహనానికి అతికించాలని లేనిపక్షంలో ప్రతి బండి పైన స్వయంగా మేమే వెళ్లి ప్రధాని మోడీ ఫోటోను అతికిస్తామని పేర్కొన్నారు.కార్యక్రమంలో మండల అధ్యక్షుడు బద్రి ప్రధాన కార్యదర్శులు ఎం నరసింహమూర్తి . శివ దత్త రెడ్డి, అమర్నాథ్, ఓబుళాపురం వార్డు మెంబర్, శంకర్ కోడిపల్లి నాగరాజు యువ మోర్చా నాయకులు పాల్గొన్నారు..

చేతగాని పాలన చేస్తున్న వైసీపీని సాగనంపుదాం..

విశాలాంధ్ర- అనంతపురం రూరల్: రాష్ట్రంలో నాలుగున్నరేళ్లుగా చేతగాని పాలన చేస్తున్న వైసిపి ప్రభుత్వాన్ని సాగనంపుదామని టిడిపి అర్బన్ పరిశీలకులు రమణారెడ్డి పిలుపునిచ్చారు. బాబు షూరిటీ భవిష్యత్తు గ్యారంటీ కార్యక్రమంలో భాగంగా అనంతపురం నగరంలోని 28వ డివిజన్ సాయినగర్ లో పర్యటించారు. ప్రతి ఇల్లు తిరుగుతూ భవిష్యత్తుకు బాబు ఇచ్చిన గ్యారెంటీ బాండ్లను పంపిణీ చేశారు. సీఎం జగన్ సింహం కాదు...పరదాల మాటున పాలన చేస్తున్న మోసకారి అని విమర్శించారు. రాష్ట్రాన్ని సర్వ నాశనం చేసిన జగన్ కు మరొక అవకాశం ఇవ్వొద్దని కోరారు. కార్యక్రమంలో మాజీ కార్పొరేటర్ సరిపూటి రమణ, ఎస్టీ సెల్ నగర అధ్యక్షులు, యూనిట్ ఇన్చార్జి గుజ్జల మనోహర్, నారాయణస్వామి యాదవ్, సరిపూటి, శ్రీకాంత్, నాగరాజు నాయుడు, ఈడిగ మారుతి గౌడ్, గుండప్ప, బోయ వెంకటప్ప, తాహీర్, గిరి, బోయ రవి తదితరులు పాల్గొన్నారు.

రైల్వే నిబంధనలు ఉల్లంఘిస్తే చర్యలు

సూపరింటెండెంట్ ఉమా మహేష్

విశాలాంధ్ర-రాయదుర్గం రూరల్: ప్రయాణికులు రాయదుర్గం రైల్వే స్టేషన్‌లో నిబంధనలు పాటించకుంటే వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని సూపరింటెండెంట్ ఉమా మహేష్ శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. రాయదుర్గం రైల్వే స్టేషన్ ఆవరణలో బహిరంగ మలమూత్ర విసర్జన చేయడం నిషేధించామని, ద్విచక్ర వాహనములు, సైకిల్లు, ఆటోలు రైల్వే ప్లాట్ఫారం ఆవరణలో పార్కు చేసిన కేసు నమోదు చేయపడుతుందని పేర్కొన్నారు. రైల్వే స్టేషన్ లోపల రైలు టికెట్, ప్లాట్ఫారం టికెట్ లేకుండా సంచరించిన వారిపై కూడా చట్టపరమైన చర్యలు తీసుకోబడుతుందన్నారు. అటువంటి వారిపై జరిమానా విధించబడుతుందని తెలిపారు. ముఖ్యంగా పగలు రాత్రి తేడా లేకుండా మద్యం సేవిస్తూ మద్యం బాటులను పగలగొడుతున్న వారిపై కఠిన చర్యలు తీసుకోబడుతుందని హెచ్చరించారు. ప్రయాణికులు, ఆటో డ్రైవర్లు, వాహనదారులు, పట్టణ ప్రజలు రైల్వే శాఖతో సహకరించాలని కోరారు.

గ్రంథాలయాలు విజ్ఞాన భాండాగారాలు..

విశాలాంధ్ర-తాడిమర్రి: గ్రంథాలయాలు విజ్ఞాన భాండాగారాలు అని గ్రంథాలయ అధికారి డి.సీనానాయక్ పేర్కొన్నారు. శనివారం తాడిమర్రిలోని గ్రంథాలయంలో 56వ జాతీయ గ్రంథాలయ వారోత్సవాలు అత్యంత వైభవంగా నిర్వహించారు. ఇందులో భాగంగా 5వ రోజు స్థానిక జడ్పీహెచ్ పాఠశాల విద్యార్థులకు విభిన్న అంశాలపై పట్టు సాధించడానికి వ్యాసరచన పోటీలు, పోటీతత్వం, కళా నైపుణ్యం పెంపొందించడానికి నిర్వహించారు. అదేవిధంగా స్వతంత్ర సమరయోధుల చిత్రలేఖనంపై కూడా పోటీ, క్విజ్ కాంపిటీషన్, వాలీబాల్ పోటీలు నిర్వహించారు. పాఠశాల ఉపాధ్యాయులు మాట్లాడుతూ గ్రంథాలయాలు ఇటువంటి వారోత్సవాలను నిర్వహించడం, విద్యార్థులకు ఎంతో ఉపయోగమని తెలిపారు. సాధనతో సాధించలేనిది ఏమీ లేదు అని తెలిపారు. కార్యక్రమంలో గ్రంథాలయ సిబ్బంది, పాఠకులు పాల్గొన్నారు.

తాగునీటి కోసం బోరు బావి తవ్వకం

విశాలాంధ్ర-చిలమత్తూర్ రూరల్: మండల పరిధిలోని గ్రామాలలో వేసవిలో త్రాగునీటి ఎద్దడి రాకుండా ప్రత్యేక చర్యలు చేపట్టాలని నియోజకవర్గ ఇంచార్జి దీపిక ఆదేశాల మేరకు ఎంపిపి పురు షోత్తమరెడ్డి సూచించారు. శనివారం కొడికొండ చెక్‌పోస్ట్‌లో అహుడా లేఅవుట్ ప్రక్కన" జల్ జీవన్ మిషన్" పథకంలో భాగంగా కోడూరు సర్పంచ్ మురళీమోహన్ ఆధ్వర్యంలో తాగునీటి కోసం నూతన బోరు బావి వేయించారు, నీరు పుష్కలంగా పడింది. గ్రామాల్లో తాగునీటి సమస్యలు ఎక్కడ ఉన్నా తనదృష్టికి తేవాలని నాయకులు, కార్యకర్తలకు సూచించారు. కార్యక్ర మంలో వైసీపీ నాయకులు బాబే నాయక్, కన్వీనర్ శంకర్ రెడ్డి, రమేష్ పాల్గొన్నారు.